RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 02 సంచిక : 364 గురువారం 27-11-2025 పేజీలు : 8

## జీ20 సదస్సుకు దక్షిణాఫ్రికాను ఆహ్వానించే ప్రసక్తే లేదు: ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. 2026లో అమెరికా మియామిలో జరగనున్న జీ20 శిఖరాగ్ర సమావేశానికి దక్షిణాఫ్రికాకు ఆహ్వానం ఉండదని ఆయన ప్రకటించారు. దక్షిణాఫ్రికాలో జరుగుతున్న భయంకరమైన మానవ హక్కుల ఉల్లంఘనలను తీవ్రంగా విమర్శిస్తూ ట్రంప్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్ వేదికగా వెల్లడించారు.అలాగే తన పోస్టులో 2026లో జరగనున్న జీ20 సదస్సు వేదికను కూడా ట్రంప్ ప్రకటించారు. వచ్చే ఏడాది అమెరికాలో శిఖరాగ్ర సదస్సు జరుగుతుందని ఈ ఏడాది జరిగిన సమావేశంలో ప్రకటించారు. ఈ క్రమంలో వచ్చే ఏడాది ఫ్లోరిడాలోని గ్రేట్ సిటీ మియామిలో జీ20 సదస్సుకు వేదిక కానుందని ఆయన వెల్లడించారు. అలాగే, దక్షిణాఫ్రికాపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దక్షిణాఫ్రికాలో శ్వేతజాతీయులు ఎదుర్కొంటున్న మానవ హక్కుల ఉల్లంఘనలను అంగీకరించడానికి లేదా పరిష్కరించడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిరాకరిస్తోందని ట్రంప్ చెప్పారు. అందుకే దక్షిణాఫ్రికాలో జరిగిన అమెరికా జీ20 సమావేశానికి హాజరు కాలేదని ట్రంప్ వివరించారు.దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆఫ్రికానర్స్, డచ్, ఫ్రెంచ్, జర్మన్ మూలాలున్న తెల్లజాతీయులపై మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని, వారిని చంపేస్తున్నారని ట్రంప్ ఆరోపించారు. ఆ సర్కారు వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. వారి వ్యవసాయ భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని మండిపడ్డారు.



## ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది

- సీఎం రేవంత్ రెడ్డి

- యువతను తీర్చిదిద్దడానికి నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశాం
- సాఫ్రాన్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- హైదరాబాద్‌లో సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంలో సీఎం

**హైదరాబాద్‌లో విమానయాన రంగానికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో పార్క్‌లో ఫ్రెంచ్ దిగ్గజ సంస్థకు చెందిన సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీని ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. భారత ఏవియేషన్ రంగంలో ఇదో కీలక మలుపన్న మోదీ, సాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఫ్రెంచ్ దిగ్గజ సంస్థ సాఫ్రాన్ వాణిజ్య విమానాలకు శక్తినిచ్చే LEAP ఇంజిన్ల నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్‌హాల్ సౌకర్యాన్ని కల్పించనుంది.**

ఏవియేషన్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో పేరెన్నిక గన్న సఫ్రాన్ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫెల్ ఫైటర్ జెట్‌లో వినియోగించే %వీ%88 ఇంజిన్ల కోసం మరో ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని త్వరలో ఏర్పాటు చేయనుంది. ఇవాళ్టి నుంచి భారతదేశ విమానయాన రంగం కొత్త ఊపును సంతరించుకుంటుందన్న ప్రధాని సాఫ్రాన్ ఏర్పాటు చేసిన ఎమ్ఆర్ఓ కేంద్రం వల్ల భారతదేశాన్ని గ్లోబల్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ హబ్‌గా తీర్చిదిద్దడంలో తోడ్పడుతుందని పేర్కొన్నారు. "భారత్ విమానయాన రంగం వేగంగా విస్తరిస్తున్నందున మెయింటనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ రంగం-ఎమ్ఆర్ఓ అవసరం కూడా పెరుగుతోంది. మన దేశం 85 శాతం ఎమ్ఆర్ఓ పని దేశం వెలుపలే జరుగుతోంది. దీని వల్ల ఖర్చు పెరుగుతోంది. ఎక్కువ సమయం పడుతోంది. విమానం చాలా రోజులు నేలపైనే ఉంటోంది. భారత్ వంటి విశాలమైన ఏవియేషన్ రంగానికి ఈ పరిస్థితి సరికాదు. అందుకే భారత ప్రభుత్వం దేశంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. సాఫ్రాన్ సంస్థ అంతర్జాతీయ శిక్షణ, భారతీయ సంస్థలతో కలిసి దేశంలో తయారు చేసే శ్రామిక శక్తి రాబోవు సంవత్సరాల్లో ఎమ్ఆర్ఓ ఎకోసిస్టమ్‌కు కొత్త దిశను నిర్దేశిస్తుంది"

-నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

**సాఫ్రాన్ సంస్థకు ధన్యవాదాలు :** సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫ్రెంచ్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా

మిగతా 2లో

## రాజ్యాంగ విధులే ప్రజాస్వామ్యానికి పునాదులు

- రాజ్యాంగ దినోత్సవం వేళ దేశ ప్రజలకు మోదీ లేఖ
- రాజ్యాంగ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని మోదీ పిలుపు
- విధులు సక్రమంగా నిర్వర్తిస్తేనే హక్కులు ఏర్పడతాయి!
- సర్దార్ పటేల్ స్ఫూర్తితోనే ఆర్టికల్ 370, 35ఏ రద్దు
- రాజ్యాంగం వల్లే ప్రధాని అయ్యాను



**ఢిల్లీ:** రాజ్యాంగ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని దేశ పౌరులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. పౌరుల రాజ్యాంగ విధులే బలమైన ప్రజాస్వామ్యానికి పునాదులని ఆయన చెప్పారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు సందేశమిస్తూ ప్రధాని మోదీ ఓ బహిరంగ లేఖను విడుదల చేశారు. ఓటుహక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు.

తొలిసారి ఓటుహక్కును పొందిన 18 ఏళ్ల యువతను సత్కరిస్తూ పాఠశాలలు, కాలేజీల్లో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించాలని మోదీ పిలుపునిచ్చారు. బాధ్యతలను నిర్వర్తించే వైఖరి నుంచే హక్కుల ప్రవాహం జరుగుతుందని మహాత్మా గాంధీ విశ్వసించారని తెలిపారు. ప్రజలంతా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తేనే సామాజిక, ఆర్థిక వికాసానికి పునాదులు పడతాయని భారత జాతిపిత చెప్పేవారని గుర్తుచేశారు.

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, బీఆర్ అంబేద్కర్ వంటి ఎంతోమంది మహానుభావులు భారత రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించారని మోదీ కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్, బిర్సా ముండా, మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు ఎనలేనివన్నారు. ఆ మహోన్నతులను తలచుకోగానే రాజ్యాంగ విధులు గుర్తుకొస్తాయని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏలో ప్రత్యేకంగా

మిగతా 2లో



## 'రాజ్యాంగంపై దాడి జరగనివ్వను

- దానిని రక్షించడమే నా కర్తవ్యం'- రాహుల్ గాంధీ

భారత రాజ్యాంగం గురించి కీలక వ్యాఖ్యలు చేసిన రాహుల్

**ఢిల్లీ :** రాజ్యాంగం పేదలకు రక్షణ కవచమని, దానిని రక్షించడమే తన కర్తవ్యమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. రాజ్యాంగంపై ఎటువంటి దాడిని అనుమతించబోమని ప్రజలు ప్రతిజ్ఞ చేయాలని కోరారు. రాజ్యాంగంపై ఏదైనా దాడి జరిగితే ముందు నిలబడే వ్యక్తిని తానేనని అన్నారు. రాజ్యాంగం సురక్షితంగా ఉన్నంత వరకు ప్రతి భారతీయుడి హక్కులు సురక్షితంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ మేరకు ఎక్స్‌లో రాహుల్ పోస్ట్ చేశారు. "భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు. అది దేశంలోని ప్రతి పౌరుడు చేసిన పవిత్ర వాగ్దానం. ఏ మతమైనా, ఏ కులమైనా, ఏ ప్రాంతం వారైనా, ఏ భాష మాట్లాడినా, పేదలైనా, ధనికులైనా రాజ్యాంగం ద్వారా సమానత్వం, గౌరవం, న్యాయం పొందుతారు. రాజ్యాంగం పేదలు, అణగారిన వర్గాలకు చెందిన ప్రతి పౌరుడి గొంతుకకు రక్షణ కవచం. రాజ్యాంగం సురక్షితంగా ఉన్నంత కాలం ప్రతి భారతీయుడి

మిగతా 2లో

## భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం: రాష్ట్రపతి ముర్ము

- భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 'సంవిధాన్ సదన్' సెంట్రల్ హాల్‌లో ద్రౌపది ముర్ము ప్రసంగం
- రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట



భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్ వేదికగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ విపక్ష నేత

మిగతా 2లో

## 'భారత్‌లో అరుణాచల్ విడదీయరాని అంతర్భాగం'- చైనా వ్యాఖ్యలను ఖండించిన విదేశాంగ శాఖ



- చైనా ఎంత తిరస్కరించినా మార్చలేరని తేల్చిచెప్పిన భారత్

అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో విడదీయరాని అంతర్భాగమేనని చైనాకు భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయంపై ఎంత తిరస్కరణ తెలిపినా వాస్తవం మారదని తేల్చిచెప్పింది. చైనాలోని షాంఘై విమానాశ్రయంలో అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన భారతీయ మహిళ పెమా వాంగ్‌జమ్ థాంగ్‌డాక్‌ను నిర్బంధించిన ఘటనపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటన దౌత్యపరంగా పెద్ద వివాదంగా మారుతోంది. మీడియాతో మాట్లాడిన విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ

మిగతా 2లో

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏం చేసినా ఒక మిషన్ ఉంటుంది.. అదే 'కమీషన్': హరీశ్ రావు ఎద్దేవా

- కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.50 వేల కోట్ల పవర్ స్కామ్‌కు తెరలేపిందని ఆరోపణ
- పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో 30, 40 శాతం కమీషన్లు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శ



2



2

## కర్ణాటక సంక్షోభాన్ని నేను, సోనియా, రాహుల్ గాంధీ పరిష్కరిస్తాం: మల్లికార్జున ఖర్గే

- కర్ణాటకలో 'సీఎం' ఎవరనేది - నేను, సోనియా, రాహుల్ గాంధీ నిర్ణయిస్తాం: మల్లికార్జున ఖర్గే

## 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, 17 శాతానికి తగ్గించారు: కేటీఆర్

- రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్
- కులగణన ఆదర్శమని రాహుల్ గాంధీ చెప్పారు కానీ ఉన్న రిజర్వేషన్లు తగ్గించారని వ్యాఖ్య
- హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆరోపణ

2



# ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది

ఉందన్నారు. హైదరాబాద్‌ను ఎంచుకున్న సాఫ్రాన్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని, ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోందన్నారు.

ఏవియేషన్‌కు చెందిన ఎన్నో సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో నెలకొన్నాయని, ఏవియేషన్, ఎరోస్పేస్‌కు చెందిన ఉన్నత నిపుణులు కూడా హైదరాబాద్ ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూర్ మధ్య వైమానిక, రక్షణ రంగ కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రధానిని సీఎం కోరారు. "ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఈ కొత్త ఫెసిలిటీ తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన మైలురాయి. ఏరోస్పేస్, రక్షణ రంగంలో హైదరాబాద్ భారత్‌కు మేజర్ హబ్‌గా ఉంది. మా వద్ద 25 అతిపెద్ద అంతర్జాతీయ సంస్థలు, 1500 ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. మా ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎంఎస్ఎంఈ విధానం దేశంలోనే అత్యుత్తమంగా నిలిచాయి. అత్యంత సంక్లిష్టమైన, కచ్చితమైన ఇంజనీరింగ్ ప్రాజెక్టులకు తెలంగాణ ప్రథమ ఎంపికగా ఉంది. సాఫ్రాన్ వంటి భాగస్వామ్యులకు తెలంగాణ మద్దతు కొనసాగిస్తుంది. ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పిస్తుంది. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాన్ని ప్రోత్సహిస్తుంది" –రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

ఏవియేషన్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో పేరెన్నిక గన్న సఫ్రాన్ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫేల్ ఫైటర్ జెట్‌లో వినియోగించే %వీ%88 ఇంజిన్ల కోసం ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం జీఎంఆర్ ఏరోపార్క్‌లోనే ఏర్పాటు చేసే ప్రత్యేక ఫెసిలిటీ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు భూమిపూజ చేశారు. సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీ 2026లో అందుబాటులోకి రానుంది. ఏటా 300 లీప్ ఇంజిన్లకు సేవలందించే ఈ ఫెసిలిటీ 2035 నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది. ఈ ఫెసిలిటీ ద్వారా వెయ్యి మందికి పైగా అత్యంత నైపుణ్యం కలిగిన భారతీయ సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లకు ఉపాధి లభించనుంది.

ఈ కొత్త ఫెసిలిటీలో స్వదేశీ సామర్థ్యాలను అభివృద్ధి చేయడం వల్ల విదేశీ మారక ద్రవ్య నిల్వల వినియోగం తగ్గటం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. ఈ ఫెసిలిటీ ద్వారా భారతదేశం ప్రపంచ విమానయానానికి హబ్‌గా మారనుంది.

# రాజ్యాంగ విధులే ప్రజాస్వామ్యానికి పునాదులు

ప్రాథమిక విధుల ప్రస్తావన ఉందని ప్రధాని చెప్పారు. సమష్టిగా సామాజిక, ఆర్థిక వికాసాన్ని సాధించే మార్గాలపై ఈ విధులు దిశానిర్దేశం చేస్తాయన్నారు. పౌరులంతా ఎవరి విధులను వారు సక్రమంగా నిర్వర్తిస్తేనే సమాజంలో హక్కులు ఏర్పడతాయని గాంధీజీ చెప్పేవారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

వికసిత భారత్ దిశగా దేశం పయనిస్తున్న ఈ తరుణంలో విధులను నిర్వర్తించడానికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని దేశ ప్రజలకు ఆయన సూచించారు. ఇప్పుడు భారత ప్రభుత్వం రూపొందిస్తున్న విధానాలు, తీసుకుంటున్న నిర్ణయాలు రాబోయే తరాల జీవితాలను మారుస్తాయన్నారు. దేశం మనకు చాలా ఇచ్చిందనే ఆలోచన వస్తే, ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా, స్వచ్ఛందంగా విధులను నిర్వర్తించేందుకు సిద్ధమైపోతారని మోదీ పేర్కొన్నారు. మన ప్రతీ చర్య, ప్రతీ నిర్ణయం దేశ లక్ష్యాలు, ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, తద్వారా భారత రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను నెరవేర్చాలని కోరారు.

సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చొరవ, దార్శనికత వల్లే భారతదేశ రాజకీయ ఏకీకరణ సాధ్యమైందని మోదీ అన్నారు. ఆయన స్ఫూర్తితోనే సాహసోపేతంగా ఆర్టికల్ 370, 35ఏలను రద్దు చేశామన్నారు. ఇప్పుడు జమ్మూకశ్మీరులోనూ రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు అవుతోందన్నారు. మహిళలు, అణగారిన వర్గాల ప్రజలకూ రాజ్యాంగ హక్కులు దక్కేలా చేస్తున్నామని మోదీ తెలిపారు. "భారత రాజ్యాంగం వల్లే నేను దేశ ప్రధాని అయ్యాను. నేనొక సామాన్య కుటుంబం నుంచి వచ్చాను. ఆర్థికంగా మా కుటుంబం పరిస్థితి అంతంతే. అయినా నేను గత 24 ఏళ్లుగా దేశ ప్రజలకు సేవ చేయగలుగుతున్నాను. నాకు బాగా గుర్తుంది, 2014లో తొలిసారి పార్లమెంటు భవనంలోకి అడుగుపెట్టేటప్పుడు వినమ్రంగా వంగి మెట్లకు మొక్కాను. ఎందుకంటే అది ప్రజాస్వామ్య దేవాలయం. 2019లో పార్లమెంటు సెంట్రల్ హాల్ వేదికగా నేను వినమ్రంగా వంగి నుదుటితో భారత రాజ్యాంగ గ్రంథాన్ని తాకి నమస్కారాలు సమర్పించాను. నాలాంటి ఎంతోమందికి ఎన్నో అవకాశాలను భారత రాజ్యాంగం ఇచ్చింది. నా లాంటి వాళ్లకు కలలు కనే శక్తిని, ఆ దిశగా పనిచేసేలా బలాన్ని రాజ్యాంగమే ప్రసాదించింది" అని ప్రధాని మోదీ తెలిపారు.

**రాజ్యాంగం వల్లే సమానమైన హక్కులు : హోంమంత్రి అమిత్‌షా**

రాజ్యాంగం వల్లే దేశ ప్రజలందరికీ సమానమైన హక్కులు, గౌరవపూర్వక జీవితాలు లభించాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను చైతన్యపరిచే గొప్ప సందేశాన్ని ప్రధాని మోదీ విడుదల చేశారని చెప్పారు.

1949 నవంబరు 26న భారత రాజ్యాంగానికి ఆమోదముద్ర లభించిందని, నాటి నుంచే ఏటా నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని గుర్తుచేశారు. రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించిన బాబాసాహెబ్ అంబేద్కర్, రాజేంద్ర ప్రసాద్‌లను ఈ దేశం ఎన్నటికీ మరువదన్నారు. రాజ్యాంగ దినోత్సవం వేళ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం: రాష్ట్రపతి ముర్ము

మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కీలక ప్రసంగం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారితో భారత రాజ్యాంగ ప్రవేశికను చదివించారు. తెలుగు, ఒడియా, అస్సామీస్, కశ్మీరీ, బోడో, పంజాబీ, నేపాలీ, మరాఠీ, మళయాలం భాషల్లో ప్రచురించిన భారత రాజ్యాంగ గ్రంథం డిజిటల్ వర్షన్‌లను ఈ సందర్భంగా రాష్ట్రపతి విడుదల చేశారు. భారత్ కే సంవిధాన్ మే కళా ఔర్ కాలిగ్రఫీ శీర్షికతో ఒక స్మారక బుక్‌లెట్‌ను రిలీజ్ చేశారు.

ప్రజల స్వాభిమానాన్ని కాపాడే ఎన్నో హక్కులను దేశ ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోందని పేర్కొన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగమే మార్గదర్శి అని ఆమె స్పష్టం చేశారు. శాసనాల్లో ఎన్ని మార్పులు చేసినా రాజ్యాంగానికి లోబడి ఉన్నామన్నారు. రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని, అందులో భాగంగానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకొచ్చినట్లు రాష్ట్రపతి చెప్పారు. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని, ఆర్థిక ఏకీకరణలో భాగంగా జీఎస్టీ వ్యవస్థను తీసుకొచ్చామన్నారు.

**జాతీయతావాదం దిశగా పౌరులను నడిపే గొప్ప గ్రంథం**

వలసవాద మనస్తత్వాన్ని త్యజించి, జాతీయతావాద ఆలోచనా వైఖరి దిశగా పౌరులను నడిపే గొప్ప గ్రంథం రాజ్యాంగం అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మహిళలు, యువత, ఎస్సీలు, ఎస్టీలు, రైతులు, మధ్యతరగతి, కొత్తగా మధ్యతరగతిలో చేరుతున్న వారు భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి తెలిపారు. ఇటీవలి కాలంలో 25 కోట్ల మంది భారతీయులను దారిద్ర్య రేఖ నుంచి బయటికి తీసుకురావడం అనేది భారతదేశ గొప్ప విజయమని ఆమె కొనియాడారు.

**ఇదే రోజున, ఇదే భవనంలో రాజ్యాంగాన్ని ఆమోదించారు**

"1949 సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున (నవంబరు 26), ఇదే భవనం(రాజ్యాంగ సభ సెంట్రల్ హాల్) వేదికగా భారత ప్రజలు రాజ్యాంగాన్ని ఆమోదించారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, కొంతకాలం పాటు తాత్కాలిక పార్లమెంటుగానూ రాజ్యాంగ సభ సేవలు అందించింది. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ వ్యవహరించారు. ఆయనే మన రాజ్యాంగ ప్రధాన రూపకర్త. ఈ గొప్ప చారిత్రక సందర్భం వేళ మీ అందరి నడుమ ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాను. దేశ ప్రజల వ్యక్తిగత, ప్రజాస్వామిక హక్కులకు సదా రక్షణ లభించాలని భారత రాజ్యాంగ రూపకర్తలు కోరుకున్నారు" అని రాష్ట్రపతి ముర్ము చెప్పారు.

**భారత్ ఎప్పటికీ ఒక్కటే అని రాజ్యాంగం నిరూపించింది : ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్**

"ప్రవేశిక భారత రాజ్యాంగానికి ఆత్మ లాంటిది. భారత్ ఒక్కటే, సదా అది ఒక్కటిగానే ఉంటుందని రాజ్యాంగ ప్రవేశిక నిరూపించింది. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా భారత పౌరులంతా కలిసి పనిచేయాలి. ప్రజా ప్రతినిధులంతా ప్రజల సముచిత కోరికలు, డిమాండ్లను సాధించేందుకు కృషి చేయాలి. ఆ దిశగానే వారు అసెంబ్లీలు, పార్లమెంటులలో చర్చలు జరపాలి. ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ దేశమూ గొప్పదిగా ఎదగలేదు. మనమంతా మన పాత్రలను, బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ ప్రత్యేకమైన రోజున నేను మన రాజ్యాంగానికి ప్రణామాన్ని సమర్పిస్తున్నాను. రాజ్యాంగం బోధించిన విలువలకు కట్టుబడి నడుచుకుంటామని మనమంతా ప్రతిన బూనుదాం. సులభతరమైన జీఎస్‌టీ వ్యవస్థ వల్ల వన్ నేషన్ వన్ ట్యాక్స్ విధానం అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల వ్యాపారాలు చేయడం ఈజీగా మారింది. ప్రజల అభ్యున్నతికి మార్గం సుగమం అయింది. సామాజిక న్యాయం, బలహీనవర్గాల ఆర్థిక సాధికారతకు రాజ్యాంగం ప్రాధాన్యత ఇచ్చింద" అని సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్ ప్రసంగించారు.

**రాజ్యాంగాన్ని అనుసరిస్తే 2047కల్లా వికసిత్ భారత్ : లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా**

"రాజ్యాంగాన్ని, దాని సందేశాన్ని దేశ ప్రజలంతా అనుసరిస్తే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుంది. ఇందుకోసం వికసిత భారత్ అనేది మనందరి ఏకైక లక్ష్యంగా మారాలి. రాజ్యాంగ లక్ష్యాలు, విలువలను మనం పాటిస్తేనే, వాటికి అనుగుణంగా నడుచుకుంటేనే వికసిత భారత్‌ను సాధించగలం. అభివృద్ధి, న్యాయం, ఐక్యత, స్నేహభావం, మానవత్వం అనే అంశాల సమాహారంగా ఉండే వికసిత భారత్‌ను సాకారం చేద్దాం. ఈ పవిత్రమైన సంవిధాన్ సదన్‌లోనే భారత రాజ్యాంగ రచన జరిగింది. ఇందులోనే మన రాజ్యాంగానికి 1949 నవంబరు 26న ఆమోదముద్ర లభించింది. దేశ ప్రజల ఆశయాలు ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని రచించారు" అని సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రసంగించారు.

# 'భారత్‌లో అరుణాచల్ విడదీయరాని అంతర్భాగం'- చైనా వ్యాఖ్యలను ఖండించిన విదేశాంగ శాఖ

చేసిన తాజా వ్యాఖ్యలను పూర్తిగా తోసిపుచ్చారు. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని తెలిపారు. ఈ విషయం స్వయంప్రతిపాదితమైన వాస్తవమని చెప్పారు. చైనా ఎంత తిరస్కరించినా దీన్ని మార్చలేరని ఆయన చెప్పారు.

**వీసా రహిత రవాణా ఉన్నప్పటికీ నిర్బంధం!**

జపాన్‌కు ప్రయాణిస్తున్న పెమా వాంగ్‌జమ్ థాంగ్‌డాక్ షాంఘై పుడాంగ్ విమానాశ్రయంలో ట్రాన్సిట్‌లో ఉండగా చైనా ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆమెను అడ్డుకున్నారన్నది తెలిసింది. 24 గంటల వరకూ వీసా లేకుండా ట్రాన్సిట్‌కు అనుమతించే నిబంధన చైనాలో అమల్లో ఉన్నప్పటికీ, ఆమెను 18 గంటల పాటు నిలిపివేసి ప్రశ్నించినట్లు సమాచారం.

ఈ చర్య అంతర్జాతీయ విమాన ప్రయాణ నిబంధనలకు స్పష్టమైన ఉల్లంఘన అని భారత విదేశాంగశాఖ పేర్కొంది. చైనా ఇప్పటికీ ఆ నిర్బంధంపై సరైన కారణం చెప్పలేకపోతోందని తెలిపింది. ఇది వాణిజ్య విమాన ప్రయాణానికి సంబంధించిన అనేక అంతర్జాతీయ ఒప్పందాలను ఉల్లంఘిస్తోందని జైస్వాల్ తెలిపారు.

**అనవసర ప్రశ్నలు వేసి, ఎగతాళి చేశారని!**

భారత్ చేసిన ఆరోపణలను బీజింగ్ తిరస్కరించింది. పెమా వాంగ్‌జమ్‌ను ఎలాంటి బలవంతపు చర్యలు లేకుండా, చట్టబద్ధమైన ప్రక్రియల ప్రకారం మాత్రమే తనిఖీ చేశామని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు. ఆమెపై ఎలాంటి చర్యలు లేదా ఉద్దేశపూర్వక వేధింపులు జరగలేదని చైనా స్పష్టం చేసింది.

అయితే పెమా వాంగ్‌జమ్ మాత్రం దీనికి విరుద్ధంగా అనుభవాలను వివరిం చింది. తనపై చైనా అధికారులు భారత పౌరసత్వం గురించి అనవస ర ప్రశ్నలు వేసి, ఎగతాళి చేశారని ఆమె వెల్లడించింది. 18 గంటల కష్టసాధ్యమైన పరిస్థితిని దిల్లీ, బీజింగ్‌లోని భారత దౌత్య కార్యాల యాలు జోక్యం చేసుకున్న తర్వాతే ముగిసిందని ఆమె చెప్పింది.

**భారత్ నుంచి కఠిన డిమార్షే**

ఈ ఘటనపై భారత్ అధికారికంగా తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ చైనాకు డిమార్షే జారీ చేసింది. దిల్లీలోని చైనా రాయబార కార్యాలయానికి, బీజింగ్‌లోని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖకు భారత్ ఒకేసారి పత్రాలు పంపింది. భారత పౌరులతో ఇలాంటి వ్యవహారం అంగీకారయోగ్యం కాదని స్పష్టం చేసింది.

**అరుణాచల్‌పై పాత వివాదం– కొత్త ఉద్రిక్తత**

అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా తరచూ అనవసరమైన హక్కుల వాదన చేస్తుంటుంది. కానీ భారత్ ఎప్పటిలానే దీనిని పూర్తిగా తిరస్కరించింది. "ఇది చర్చకు వస్తుంది అనే ప్రశ్నే లేదు. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశ భాగమనేది తార్కికంగా, చారిత్రకంగా, పరిపాలనా రీతిలో స్పష్టం" అని ప్రభుత్వ వర్గాలు తెలియజేశాయి. ఈ తాజా ఘటనతో భారత్–చైనా సంబంధాల్లో మరోసారి ఉద్రిక్తత పెరిగింది. లద్దాఖ్‌లో సరిహద్దు సమస్యలు ఇంకా కొనసాగుతున్న వేళ, భారత పౌరురాలిపై చైనా చర్య మరో కొత్త వివాదానికి దారితీసింది.

# ఇమ్రాన్ ప్రాణాలతో ఉన్నట్లా లేనట్లా

ఇమ్రాన్ ప్రాణాలతో ఉన్నట్లా లేనట్లా పాక్ సైన్యంచేతిలో అంతం అయ్యాడా? సైనిక చీఫ్ మునీర్ సైగలతోనే లాకప్ డెత్? అఫ్ఘన్...ఖైబర్ ప్రాంత మీడియా అధికారుల వెల్లడి కట్టుదిట్టమైన అడియాలా జైలువద్దకు జనం రాక ఎటువంటి ప్రకటన వెలువరించని పాక్ ప్రభుత్వం

ఇస్లామాబాద్ : క్రికెట్ బ్రాండ్, పాకిస్థాన్ రాజకీయాల్లో సంచలనమై, పాకిస్థాన్ తెహరీక్ ఏఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ పెట్టి ప్రధాని అయిన ఇమ్రాన్ ఖాన్ ఎక్కడున్నాడు? ఏ స్థితిలో ఉన్నాడు? అనేది పాక్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా తీవ్రసంచలనం అయింది. అత్యంత అల్ప స్థాయి అవినీతి ఆరోపణలపైనే జైలుపాలయిన ఇమ్రాన్ ఖాన్ దాదాపుగా మూడు సంవత్సరాలుగా రావల్పిండిలోని అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల కంచుకోట వంటి జైలు అడియాలా కారాగాచంలో మగ్గిపోతున్నాడు. అయితే ఇమాన్ ఖాన్‌ను జైలులోనే తీవ్రంగా హింసించి పాక్ సైనిక వర్గాలు ఆయన ఏకాంత సెల్‌లోనే మట్టుపెట్టారనే వార్తలు పాక్ అంతటా వ్యాపించాయి. ఇప్పుడు ఈ జైలు వెలుపల అత్యధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ఆయన అభిమానులు వచ్చి చేరుతున్నారు. మంగళవారం రాత్రి నుంచే జైలు ఆవరణ అంతటా జనం కోపోద్రిక్తులై నిండి పోయి ఉన్నారు. %ూశ్రీంశీ =ఝను% – భారతీయ విమానయానానికి సాఫ్రాన్ సొబగులు %ూఁజవతీఱంవవఎవత్% మరిన్ని



కనుగొనండి రాష్ట్ర వార్తలు వార్తల సబ్‌స్క్రిప్షన్ పవర్ బ్యాంకులు జిల్లా వార్తలు క్రీడా ఈవెంట్ టిక్కెట్లు తాజా వార్తలు స్మార్ట్‌ఫోన్లు క్రీడా పరికరాలు జాబ్ నోటిఫికేషన్స్ డిజిటల్ కెమెరాలు జైలులోనే ఇమ్రాన్‌ను చంపివేయాలని పాకిస్థాన్ శక్తివంత సైనిక విభాగం అధినేత జనరల్ అసిమ్ మునీర్ ఇటీవల ఆదేశించారని, ఈ మేరకు తరువాతి క్రమంలో ఇమ్రాన్‌ను మట్టుపెట్టారని ప్రచారం జరుగుతోంది. తమ నేత ఎక్కడున్నాడు? తమకు చూపించాలని కోరుతూ జైలు పరిసరాలలో జనం చేరుకుని నినాదాలకు దిగుతున్నారు. ఇమ్రాన్ ఖాన్ సోదరిలు కూడా ఆయన పరిస్థితి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇక బెలూచిస్తాన్, అఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖల నుంచి కూడా సోషల్ మీడియా ద్వారా ఇమ్రాన్ హత్య జరిగిందనే ప్రకటనలు వెలువడుతున్నాయి. వీటిని జనం ఎక్కువగా విశ్వసిస్తున్నారు. ఖాన్‌ను కస్టడీలో చంపేశారని వదంతులు రావడంతో పలు దేశాలలో ప్రత్యేకించి దుబాయ్ ఇతర ప్రాంతాలలో దీని నిర్ధారణకు దౌత్యవర్గాలు యత్నిస్తున్నాయి. %ూశ్రీంశీ =ఝను% – నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ జైలులోనే ఆయనను చంపివేసి, తరువాత భౌతిక కాయాన్ని గుర్తు తెలియని ప్రాంతానికి తీసుకువెళ్లారని అఫ్ఘనిస్థాన్ మీడియా వార్తలు వెలువరించింది. అయితే ఇమ్రాన్ మృతి వార్తలను లేదా ఆయన లాకప్ డెత్ గురించి ఎక్కడ కూడా అధికారిక నిర్ధారణ జరగలేదు. పాకిస్థాన్ అధికార వర్గాలు ఇప్పటివరకూ దీనిపై ఎటువంటి స్పందన వెలువరించలేదు. ఇమ్రాన్ సజీవంగా ఉంటే తరువాత రాజకీయంగా తమకు ఎదుర్కొనేందుకు వీలుందని పాక్ సైన్యం నిర్ధారించుకుంది. దీనిని ఐఎస్ఐ బలపర్చింది, దీనితోనే జైలులోపలికి సైనిక వర్గాలు చేరుకుని వీలును చూసుకుని మట్టుబెట్టినట్లు తేలింది

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏం చేసినా ఒక మిషన్ ఉంటుంది.. అదే 'కమీషన్': హరీశ్ రావు ఎద్దేవా

కమీషన్లు ఎలా కొల్లగొట్టాలని మాత్రమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వ్యాఖ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదైనా చేస్తే అందులో ఒక మిషన్ ఉంటుందని, అదే 'కమీషన్' అని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.50 వేల కోట్ల పవర్ స్కామ్‌కు తెరలేపిందని ఆరోపించారు. ఇందులో పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో 30, 40 శాతం కమీషన్లు తీసుకునేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. కమీషన్లు ఎలా కొల్లగొట్టాలని మాత్రమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని విమర్శించారు.

వాటాల పంపిణీ విషయంలో మంత్రులు ఘర్షణ పడుతున్నారని వ్యాఖ్యానించారు. మంత్రుల కుటుంబ సభ్యులే బయటకు వచ్చి వాటాల అంశంపై మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అరాచ కాలకు కేంద్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారుస్తోందని అన్నారు. కొత్తగా పాల్వంచ, రామగుండం, మక్తల్‌లో 2,400 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి రూ. 50 వేల కోట్లు అవసరమని అన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.19 వేల కోట్లు చెల్లించాలని పేర్కొన్నారు. అప్పుగా రూ. 40 వేల కోట్లు తీసుకు రావాలని, దీనిని ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు.

## 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, 17 శాతానికి తగ్గించారు: కేటీఆర్

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఉన్న 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శమని రాహుల్ గాంధీ అన్నారని, కానీ ఇప్పుడున్న రిజర్వేషన్లు కూడా తగ్గించారని విమర్శించారు. కేటీఆర్ ఈరోజు వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అంటేనే పత్తి పంటకు, అజంజాహీ మిల్లుకు పేరుగాంచిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ జిల్లా పూర్వవైభవం కోల్పోయిందని అన్నారు. అలాంటి వరంగల్ జిల్లాలో కేసీఆర్ అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేశారని తెలిపారు. వరంగల్‌కు మళ్లీ టెక్స్‌టైల్ హబ్ గుర్తింపు తెచ్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను విక్రయించి, రాహుల్ గాంధీకి తెలంగాణను ఏటీఎంగా చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.

హైదరాబాద్ నగరం లోపల ఉండే కాలుష్య కారక పరిశ్రమలను, ఫార్మా పరిశ్రమను తరలించడానికి ఫార్మా సిటీని తమ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని మండిపడ్డారు. దీనిని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

## కర్ణాటక సంక్షోభాన్ని నేను, సోనియా, రాహుల్ గాంధీ పరిష్కరిస్తాం: మల్లికార్జున ఖర్గే

కర్ణాటకలో 'ముఖ్యమంత్రి మార్పు' అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య ఉన్న టగ్–ఆఫ్–వార్ త్వరలోనే పరిష్కారమవుతుందని చెప్పారు. 'సోనియా, రాహుల్ గాంధీ, తాను కలిసి ఈ సమస్యను పరిష్కరిస్తాం' అని ఖర్గే స్పష్టం చేశారు. కాగా, రానున్న 48 గంటల్లో రాహుల్–ఖర్గేల సమావేశం జరగనుందని, ఆ తర్వాత, బహుశా శుక్రవారం సిద్ధరామయ్య, డీకేఎస్‌లను దిల్లీకి పిలిపించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**రంగంలోకి రాహుల్ గాంధీ...** కర్ణాటక ముఖ్యమంత్రి సీటు కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ల మధ్య కొన్నాళ్లుగా టగ్–ఆఫ్–వార్ కొనసాగుతోంది. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీ, ఈ సమస్యను పరిష్కరించేందుకు స్వయంగా రంగంలోకి దిగారు. 'వేచి ఉండండి. నేను మీకు కాల్ చేస్తా' డీకే శివకుమార్‌కు ఓ మెసేజ్ పెట్టారు. దీనితో కర్ణాటక రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే డీకే శివకుమార్ మరోసారి దిల్లీకి వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీని కలిసేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది.

ముఖ్యమంత్రి సీటు విషయంగా, డీకే శివకుమార్ మంగళవారం అర్ధరాత్రి పీడబ్ల్యూడీ మంత్రి సతీష్ జార్కిహోళితో సమావేశం అయినట్లు సమాచారం. రహస్య ప్రాంతంలో వీరి భేటీ జరిగినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. ఇరువురి మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకునే ప్రయత్నాల్లో భాగంగానే ఇది జరిగినట్లు తెలుస్తోంది. నాయకత్వ మార్పుపై ఊహాగానాలు వెలువడుతున్న వేళ, వీరిద్దరి రహస్య సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

**200 శాతం శివకుమారే సీఎం!..** కర్ణాటక రామనగర్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మంగళవారం మాట్లాడుతూ, కాంగ్రెస్ చీఫ్ శివకుమార్ పట్ల సానుభూతితో ఉన్నారని, పైగా 100 మంది ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా ఇస్తున్నారని పేర్కొన్నారు. కనుక శివకుమార్ 200 శాతం కర్ణాటక ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు.

**డిసెంబరు 1లోపే సీఎం మార్పు!..** కర్ణాటకలో సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే చెక్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. డిసెంబరు 1న పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే నాటికి హైకమాండ్ నాయకత్వ మార్పుపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నారు. దీనిపై చర్చించేందుకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలు త్వరలోనే భేటీ అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మార్చి నెల వరకు యథాస్థితిని కొనసాగించాలని, మంత్రివర్గ విస్తరణ కోసం సిద్ధరామయ్య వర్గం పట్టుపడుతోంది. అయితే, డీకే శివకుమార్‌కు సీఎం పదవి కట్టబెట్టాల్సిందనని ఆయన మద్దతుదారులు ఒత్తిడి చేస్తున్నారు. మరి దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

**ఎందుకీ రగడ..** 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ సమయంలో మొదటి రెండున్నర సంవత్సరాలు సిద్ధరామయ్య, తరువాతి రెండున్నర సంవత్సరాలు డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా ఉండాలని ఒప్పందం చేసుకున్నారు. వాస్తవానికి ఈ ఒప్పందం ప్రకారం ఈ నవంబర్ 20తో సిద్ధరామయ్యకు ఇచ్చిన గడువు ముగిసింది. కానీ సీఎం పీఠం వదులుకోవడానికి సిద్ధరామయ్య సిద్ధంగా లేరు. దీనితో డీకే వర్గం సీఎం పీఠాన్ని శివకుమార్ కు అప్పగించాలని అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తోంది.

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

హైదరాబాద్ : పల్లెల్లో ఎన్నికల సందడి మొదలు కానుంది. రాష్ట్రంలోని పంచాయతీ ఎన్నికలకు గురువారం నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 27 నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు మొదటి దశలో ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. %ూఁజవతీఱంవవఎవత్% మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ తెలంగాణ వార్తలు వార్తాపత్రిక యాప్ ఇ–పేపర్ యాప్ రాజకీయ వార్తలు విద్య కోర్సులు బ్రేకింగ్ న్యూస్ స్మార్ట్ వాచ్‌లు జాబ్ నోటిఫికేషన్స్ జిల్లా వార్తలు రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు ఎన్నికలు జరగనుండగా మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్‌ను నిర్వహించనున్నారు. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కావడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి కూడా అమలులోకి వచ్చింది. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 564 మండలాల్లో గల 12,728 పంచాయతీలు, 1,12,242 వార్డులకు జరిగే ఎన్నికల్లో మొత్తం 1,66,55,186 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఎన్నికల్లో నోటా కూడా ఉండనుంది. రాష్ట్రంలో 2019 జనవరిలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించగా వాటికి 2024 జనవరిలో పదవీకాలం పూర్తి కావడంతో ఫిబ్రవరి నుంచి ప్రత్యేక అధికారులకు పాలనా బాధ్యతలు అప్పగించారు.

కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల కమిషనర్ సమీక్ష : గురువారం నుంచి పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికల కమిషనర్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. నామినేషన్ల ప్రక్రియ, గ్రామాల్లో భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఆమె చర్చించారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 26** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ సూర్నం నరసయ్య ఆధ్వర్యంలో కస్తూరి ఉప్పలయ్య మృతి చెందడంతో వారి కుటుంబంలో సభ్యులతో మాట్లాడి నేత్రదానానికి ఒప్పించి వారి సమ్మతంతో నేత్రాలు సేకరించి ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ నర్సయ్య మాట్లాడుతూ నేత్రదానం మరొకరికి ప్రాణదానమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ కిరణ్ కుమార్,సెక్రెటరీ ముదుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, మాజీ అధ్యక్షులు తమ్మి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వరల్డ్ స్కూల్ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే శంకరయ్యకు ఆహ్వానం



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 26**షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్‌లో ఈనెల 29న జరిగే వార్షిక దినోత్సవ వేడుకలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ శంకరయ్య ని ఆహ్వానిస్తూ పాఠశాల అధికారులు బుధవారం సంప్రదించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎన్. తులసి, సమన్వయకర్త శ్రీమతి స్వర్ణలత, క్యాంపస్ ఇన్‌చార్జ్ శ్రీ సూర్య నారాయణ ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆశీర్వచనాలు అందించాలని కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే శంకరయ్య దీనికి సానుకూలంగా స్పందించినట్లు పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి.

## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

### వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



**తొలి అక్షరం /ఏన్కూర్ 26 నవంబర్** ఏన్కూర్ లో బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులతో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు గారు సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బరిలో నిలవాలని, గత పదెండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఎన్నో మంచి కార్యక్రమాలు, ఎన్నో పథకాలు మరొకసారి ప్రజలకు తెలియజేసి స్థానిక ఎన్నికలలో దూసుకు వెళ్లాలని ఆయన అన్నారు. పార్టీలో వర్గ విభేదాలు లేకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, విభేదాలు ఉండకూడదని గులాబీ జెండా ఎగురవేయాలని అన్నారు. ప్రతి ఒక్క పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నిలవాలని, పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల వలే పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ(సంపూ), ఏన్కూర్ మండల నాయకులు భుక్యా వినోద్ కుమార్, భుక్యా ధర్మా నాయక్, షేక్ బాజీ, షేక్ చాంద్ పాషా, కడియాల సుధాకర్, షేక్ యాకుబ్ పాషా, రాచబంటి వీరభద్రం, గుగులోత్ మజీలాల్ నాయక్, దారవత్ శంకర్, గుగులోత్ ప్రవీణ్, గుగులోత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు.





**తొలిఅక్షరం / నెక్కొండ మండలం నవంబర్ 26.**వరంగల్ జిల్లా నెక్కొండమండల కేంద్రంలో కన్నుల పండువగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం అభిషేకాలు ముడుపులు కట్టే భక్తులతో కీటకిటలాడిన దేవాలయం నెక్కొండలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. ఆలయంలో కొలువు దిగిన శ్రీ నాగేంద్ర శ్రీవల్లి దేవసేన సమేత, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవమూర్తులకు ఉదయం నుంచి సర్ప సూక్త అభిషేకాలు జరిపారు. గణపతి పూజ చేసి పంచామృతాలతో మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు. భక్తులు వివాహం, సంతానం, ఆరోగ్యం, రుణ బాధలు, అన్యోన్య దాంపత్యం తదితర అంశాలపై పూజలు చేసి మొక్కులు చెల్లించి ముడుపులు కట్టారు. ఉదయం నుండి మధ్యాహ్నం దాకా కార్యక్రమం సాగింది. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ ఉత్సవం కన్నుల పండువగా సాగింది. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో వేద జ్యోతిష పండితులు శ్రావణ్ కుమార్ శాస్త్రి, డింగరి శేష పవన్ కుమారచార్యులు కళ్యాణ క్రతువు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, విగ్రహ దాతలు బొల్లం పూర్ణ చందర్ రాధిక దంపతులు,శ్రీరామలింగేశ్వర సేవా సమితి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి నామస్మరణతో ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది.

# తొర్రూర్ కోర్టులో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహణ

### రాజ్యాంగ గొప్పదనాన్ని వివరించిన జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్




**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 26** భారత రాజ్యాంగ దినోత్సవం, న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తొర్రూర్ కోర్టు బార్ అసోసియేషన్ హాలులో బుధవారం ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చైర్మన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ/జూనియర్ సివిల్ జడ్జి దామెర ధీరజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ధీరజ్ కుమార్ మాట్లాడుతూ.ప్రపంచంలోనే అత్యుత్తమమైన, గొప్పదైన రాజ్యాంగాన్ని మనం కలిగి ఉండడం గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించడంలో కృషి చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా బాధ్యతగల పౌరులుగా రాజ్యాంగబద్ధ సంస్థలను ప్రతి ఒక్కరూ గౌరవించి, కాపాడుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముకుందారారావు. ఏ జి పి లింగాల శ్రీనివాస్, బార్ ట్రెసరర్ నాగరాజు, మరియు న్యాయవాదులు వల్లపు మహేష్, మధుసూదన్, ప్రవీణ్ రాజు, వెంకటరత్నం, వల్లపు ఐలోని, విజయ, యాకేందర్, పెరుమాండ్ల శ్రీధర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగమే దేశానికి దిక్సూచి,ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవం.

### -తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి.



**తొలిఅక్షరం / నెక్కొండ మండలం నవంబర్ 26.**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 76వ, భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం సంఘం ఇంచార్జ్ తుల్ల యాకయ్య, కళాకారుల అధ్యక్షులు అలువాల మహేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి హాజరై, మాట్లాడుతూ ప్రపంచానికి ఆదర్శవంతమైన, అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగంగా, సర్వసమానాలకు, స్వేచ్ఛాయుత జీవనానికి చట్టబద్ధంగా కల్పించబడింది, భారత రాజ్యాంగం 395 ఆర్టికల్స్ తో ,8 అంగాలు 22 అంశాలతో రూపొందించిన రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించడం జరిగింది, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు వ్రాసి భారతదేశంలో దిశా,నిర్దేశంగా అందించడం జరిగిందన్నారు, భారత రాజ్యాంగ పీఠిక భారతదేశంలో సర్వసత్తాక, సార్వభౌమ్య,స్వామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రంగా నెలకొల్పుటకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయాన్ని,భావము, భావ ప్రకటన విశ్వాసము, ధర్మం, ఆధారములతో కూడిన స్వేచ్ఛ సాధించాలని, అంతస్తులను అవకాశంలోనూ సమానత్వమును చేర్చుటకు అందరిలో వ్యక్తి గౌరవాన్ని పెంపొందించుకొని, చట్టబద్ధం చేసుకుని, మనకు మనమే సమర్పించుకున్నామనీ, భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 తేదీన రాజ్యాంగ పరిశత్ ఆమోదింపబడి, 1950 జనవరి 26 నుండి అమలులోకి రావడం జరిగిందన్నారు,భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయడం జరిగినది, ఇంకా ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కన్వీనింగ్ కమిటీ సభ్యులు పోలిశెట్టి భాను ప్రకాష్, ఇటికాల సంజీవ, గ్రామ శాఖ సభ్యులు దేవులపల్లి వెంకటయ్య మునియ ప్రకాశం,ఐతె మాణిక్యం, కొత్తపల్లి లచ్చయ్య, పందుల వీరస్వామి, ఆరూరి ఏలియా, మునిగె చిన్న శ్రీనివాస్, కొత్తపల్లి రాజశేఖర్, మొగిలి, ఆరూరి కృష్ణ, కొంగరి శ్రీధర్, మందుల మురేష్,మునిగే రేణుక తదితరులు పాల్గొన్నారు.

# అంతరించి పోతున్న కులవృత్తుల కల.వింటే భారతం వినాలి, తింటే గారెలు



### - చిక్కుడు మునేష్ శ్రీనివాస్ కాకి పడిగ.




**తొలిఅక్షరం/ నెక్కొండ మండలం నవంబర్ 26.** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో ముదిరాజుల ను అడిగే అర్తివారీగా కుల వృత్తులను నమ్ముకుంటూ కొన్ని సంవత్సరాలుగా జీవనోపాధిని కొనసాగిస్తూ, మహాభారతాన్ని, మహాభారతం లోని ఖండాలను 18 పర్వాలను వివరిస్తూ ఊరు ఊరు తిరుగుతూ అర్తి వారీగా పొట్ట పోసుకుంటూ కులవృత్తిని నమ్ముకుని జీవితాన్ని కొనసాగిస్తున్న కాకి పడిన వారి యొక్క జీవన విధానాన్ని మునుముందు తరాల వాళ్ళు పటం ద్వారా కథలు చెప్పడం మహాభారతాన్ని వినడం లాంటివి లేకుండా ఏఐ టెక్నాలజీతో కూడిన సినిమాలు, టీవీలు, సీరియల్ల కు అంకితమై నాటి జీవన విధానాన్ని కొన్ని దశాబ్దాలుగా కొనసాగిస్తున్న కల వృత్తి కళాకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రభుత్వంపై ఎంతైనా ఉంది ముందు తరాల వాళ్ళు మహాభారతాన్ని పటం ద్వారా కథ చెప్పించే పరిస్థితి లేనందున కాకి పడిగ కులస్తుల,కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారి జీవనోపాధిని ఆదుకోవాల్సిన పరిస్థితి ప్రజా ప్రభుత్వం పైన ఎంతైనా ఉందని, చిక్కుడు సారయ్య, చిక్కుడు మునేష్,చిక్కుడు శ్రీనివాస్, చిక్కుడు శ్రీకాంత్, చిక్కుడు భరత్, వారి యొక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పటంతీసి పెద్దమ్మతల్లి కథ చెప్పించిన ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పెద్దమ్మతల్లి ఆధ్వర్యంలో కథ చెప్పించిన ముదిరాజ్ కులస్తులు పిట్టల రాజు,చిరబోయిన యాకాంబరం , ఇండ్ల యాకాంబ్రం,ఇండ్ల శ్రీనివాస్, అన్న బోయిన పెద్దరాజు, చిరబోయిన యాదగిరి, సుధాకర్ అన్నబోయిన రాజశేఖర్,అన్న బోయిన వంశీ, మారబోయిన రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# "మీట్యాతండా అభివృద్ధికి కొత్త దిశ -ఈసారి సర్పంచి అవకాశం ఇస్తే రాజన్న నాయక్ చంద్రకళ

**"మీట్యాతండా అభివృద్ధికి కొత్త దిశ %-%ఈసారి సర్పంచి అవకాశం ఇస్తే రాజన్న నాయక్ చంద్రకళ**

**-% సర్పంచ్ అభ్యర్థిగా గూగులోతు చంద్రకళ %-% రాజన్న నాయక్ జట్టు బలోపేతం**

**%-% 10వ తరగతి అర్హత ఉన్న వార్డు సభ్యులు ముందుకు రావాలని పిలుపు**

**%-% గ్రామ వృద్ధి, ఉపాధి, పాలు%-%పంటల విప్లవానికి రాజన్న నాయక్ మహా ప్రణాళిక**

**మీట్యాతండా గ్రామ పంచాయతీలో అభివృద్ధి సందేశంతో రాజన్న నాయక్ హావాభావాలు%ౌ**

**%తొలి అక్షరం ఇనుగుర్తి నవంబర్ 26** ఇనుగుర్తి మండల కేంద్రంలోని మీట్యాతండా గ్రామ పంచాయతీలో రాజకీయ వేడి పెరిగిన వేళ, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గూగులోతు చంద్రకళ %ఽ% రాజన్న నాయక్ నాయకత్వంలో ఏర్పడుతున్న బలమైన బృందం గ్రామ ప్రజల్లో చర్చనీయాంశమైంది. సర్పంచ్ పదవికి బలంగా ఎదుగుతున్న ఈ జట్టులో పాల్గొనదలచిన వార్డు సభ్యులు కనీసం 10వ తరగతి అర్హత కలిగి ఉండాలని రాజన్న నాయక్ ప్రత్యేక పిలుపునిచ్చారు. గ్రామ భవిష్యత్ నిర్మాణంలో చదువుకున్న యువత తాము వెంట నడవాలని ఆయన కోరారు.



"నేను సర్పంచ్ అయితే%ౌ%" అంటూ రాజన్న నాయక్ ప్రకటించిన అభివృద్ధి సంకల్పాలు ప్రస్తుతం గ్రామంలో పెద్ద చర్చనీయాంశంగా మారాయి. ప్రజలపై సామాజిక, రక్షణ, పరిపాలనా బాధ్యతలను కచ్చితంగా నెరవేరుస్తానని ఆయన స్పష్టం చేస్తూ ం గ్రామ పిల్లల విద్య, క్రీడలు, వారి భవిష్యత్తు కోసం సమగ్ర వ్యూహాలు అమలు చేస్తానని తెలిపారు.గ్రామంలో కొనసాగుతున్న గుడుంబా సమస్యను పూర్తిగా నిర్మూలించి, దాని స్థానంలో ఉపాధి అవకాశాల కోసం కుటీర పరిశ్రమలు స్థాపిస్తానని ప్రకటించారు. ముఖ్యంగా పాలు ఉత్పత్తిని రోజుకు 5000 లీటర్లకు పెంచి, హెరిటేజ్, అమూల్, విజయ వంటి పాల కేంద్రాలను గ్రామంలో నెలకొల్పేలా కృషి చేస్తానని, ప్రతి ఇంటికి రోజుకు ₹2000 ఆదాయం వచ్చేలా ప్రత్యేకంగా పాల నిధి ఏర్పాటు చేస్తానని తెలిపారు.గిరిజన కుటుంబాల సంవత్సరాలనాటి భూముల పట్టాల సమస్యపై ప్రభుత్వంతో నేరుగా చర్చలు జరిపి, ఆ పట్టాలు ప్రజల చేతుల్లో పడే వరకు పోరాడుతానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు ఇచ్చేలా సబ్సిడీ, రుణాల సమస్యలను బ్యాంకులతో కలిసి పరిష్కరించి, విస్తృత ఉపాధి అవకాశాలు సృష్టిస్తానని తెలిపారు.అంతేకాదు%ౌ% వరి, పత్తి, మిరప, మొక్కజొన్నలకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామ రైతులు కూరగాయల సాగు చేసేలా ప్రోత్సహించి, ప్రత్యేకంగా కూరగాయల మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడంపై కూడా రాజన్న నాయక్ తన దృష్టి పెట్టారు.గ్రామ అభివృద్ధిపై ఇలా స్పష్టమైన దృక్పథంతో ముందుకు వస్తున్న రాజన్న నాయక్ %-% చంద్రకళ బృందం మీట్యాతండాలో కొత్త రాజకీయ శక్తిగా ఎదుగుతుందని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన.
## -నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి.



**తొలిఅక్షరం/ నెక్కొండ మండలం నవంబర్ 26.** వరంగల్ జిల్లా మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హల్ లో నెక్కొండ పట్టణ వాస్తవ్యులు సుదనపు ప్రభాకర్ -యాకలక్ష్మి దంపతుల కుమారుడు ప్రశాంత్ -సంధ్య గల వివాహ వేడుకకి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరాబోయిన రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ చల్లా పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు, అదేవిధంగా చిన్న కోర్పోల్ వాస్తవ్యులు గజ్జల భాగ్యలక్ష్మి సంపత్ ల కుమార్తె వివాహ వేడుకలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మకూరు సతీష్, ఆత్మకూరి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్, గంగపురి చంద్రమౌళి గౌడ్, ఆత్మకూరు శ్రీనివాస్ ఎల్, ఐ సి, కొయ్యడ రాజు, కొయ్యడ ఐలయ్య, చింతల వేణుగోపాల్ గౌడ్ చింతల నవీన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలాలపై కచ్చితమైన నిఘా కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురుకు ప్రత్యక్ష సందర్శన చేసిన మహబూబాబాద్ ఎస్పీ డా. శబరీష్

**సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి పెట్టాలని సూచనలు**

**-శాంతియుత గ్రామపంచాయతీ ఎన్నికల కోసం సమగ్ర చర్యలు**

**-సిబ్బంది సమస్యలు తెలుసుకున్న జిల్లా ఎస్పీ**

**- సీసీ కెమెరాలు, పెండింగ్ కేసులు, చెక్‌పోస్టులపై సమీక్ష**




**తొలి అక్షరం ఇనుగుర్తి నవంబర్ 26**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఈరోజు కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు పోలీస్ స్టేషన్లను వరుసగా సందర్శించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, సమస్యాత్మక ప్రాంతాలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను సమీక్షించారు.మొదట కేసముద్రం పోలీస్ స్టేషన్‌కి చేరుకున్న ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో ఉన్న నేరాల వివరణ, యూ.ఐ, పెండింగ్ కేసులు, మర్డర్ కేసులు, దొంగతనాలు తదితర అంశాలను ఎస్ఐ క్రాంతి కిరణ్‌ను అడిగి తెలుసుకున్నారు. బౌగోళిక మ్యాప్ ద్వారా మండల పరిధిలోని గ్రామపంచాయతీల వివరాలు తీసుకొని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించారు.తరువాత ఇనుగుర్తి ప్రాంతానికి చేరుకున్న డా. శబరీష్, సరిహద్దు చెక్‌పోస్ట్ వివరాలు సమీక్షించారు. కొత్తగా ఏర్పడిన పోలీస్ స్టేషన్ కావడంతో ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా విధులు నిర్వహించాలని ఎస్ఐ కరుణాకర్‌కు సూచించారు.చివరిగా నెల్లికుదురు పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ, ఎన్నికల సమయంలో ఎదురయ్యే సమస్యలు, సమస్యాత్మక ప్రాంతాలపై కచ్చితమైన నిఘా పెట్టాలని తెలిపారు. సిబ్బందితో మాట్లాడి, వారికి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సందర్భనలో కేసముద్రం సీఐ సత్యనారాయణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతి కిరణ్, ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్, నెల్లికుదురు ఎస్ఐ రమేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కార్డు ప్రింట్ స్టిక్కర్ ప్రింట్ వాల్ పోస్టర్ల ప్రింట్ మిషన్ ని ప్రారంభించిన- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి. .



**తొలిఅక్షరం / నెక్కొండ మండలం నవంబర్ 26.** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో కస్నా తండా గ్రామానికి చెందిన రాము లవ్లీ ఫోటో స్టూడియో లో. స్టిక్కర్ ప్రింట్ కార్డు ప్రింట్ వాల్ పోస్టర్ల ప్రింట్ మిషిన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భక్తి అశోక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరు సాయి కృష్ణ, మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి నాయకులు నేతుల సారంగపాణి బిర్రు వేణు,తాటిపాముల వెంకటేశ్వర్లు. మధు గౌడ్ సుమన్ క్రాంతి తదితరులు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన
## సొసైటీ చైర్మన్ మారం రాము.



**తొలిఅక్షరం/ నెక్కొండ మండలం నవంబర్ 26.** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సుదనపు ప్రభాకర్, - యాకలక్ష్మి, దంపతుల కుమారుడు ప్రశాంత్, సంధ్య, వివాహ వేడుకకి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన. నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మరియు అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపెల్లి శివకుమార్, చల్లా కిషన్ రెడ్డి, గరికపాటి కృష్ణారావు, ఈదునూరి యాకయ్య, తోట సాంబయ్య, పొడిశెట్టి సత్యం, దేవనబోయిన వీరభద్రయ్య, కిషోర్, పనికర సోములు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పటేల్ రోడ్డు సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన్న ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 26** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పటేల్ రోడ్డు నుంచి చటాన్ పల్లి గేట్ వరకు నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మున్సిపల్ అధికారులు స్థానిక నాయకులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, కాంట్రాక్టర్ అఫ్జల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్ సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం చెంది తిరుపతిరెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం పటేల్ రోడ్డు వాసులు నీరటి వాసు,షఫీద్దిన్, రాజమౌని జగదీష్, మన్నే రవి ముదిరాజ్,కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# మా సేవలు ఏ ఒక్కరిని నిరుత్సాహపరచవు





**నాణ్యత ప్రమాణాలతో "జాన్వి స్పైస్ రూట్" స్నాక్స్ %ం% టిఫిన్ సెంటర్ ప్రారంభం**

**నిర్వాహకులు బాలకృష్ణ, మల్లేష్ స్పష్టం**

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 26** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో రుచికరమైన, నాణ్యత ప్రమాణాలతో కూడిన ఆహార సేవలను అందించాలనే లక్ష్యంతో "జాన్వి స్పైస్ రూట్" స్నాక్స్, టీ %ం% టిఫిన్ సెంటర్‌ను నూతనంగా ఏర్పాటు చేశారు. ఐడిబిఐ బ్యాంక్ పక్కన ఏర్పాటు చేసిన ఈ మోడర్న్ ఫుడ్ సెంటర్‌ను బుధవారం ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ గిరీషన్ నాయక్ గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన మరియు శుభ్రత ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందించడం చాలా అవసరమని పేర్కొన్నారు. జాన్వి స్పైస్ రూట్ ఈ దిశగా ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.నిర్వాహకులు బాలకృష్ణ, మల్లేష్ మాట్లాడుతూ%ొ%ప్రజల ఆరోగ్య సంరక్షణలో మా వంతు పాత్రగా ఉత్తమ నాణ్యతతో టీ, స్నాక్స్, వివిధ రకాల టిఫిన్లు అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. శుభ్రత, రుచి, నాణ్యత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాము. మా సేవలు ఏ ఒక్కరినీ నిరుత్సాహపరచవని తెలిపారు.ఇతర సేవలు, ప్రత్యేక ఐటమ్స్, తక్కువ ధరలో మంచి నాణ్యత వంటి అంశాలు ప్రజలకు ఇక్కడ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో నిర్వాహకులు పేర్కొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ సమావేశం

**యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పులిమామిడి రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం**

తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 26ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జిలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జిలు మరియు అసెంబ్లీ ఇన్చార్జిలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు జిల్లా ప్రధాన కార్యదర్శిలు అసెంబ్లీ కమిటీ మరియు మండల కమిటీ నాయకులు పాల్గొనడం జరిగింది షాద్ నగర్ జడ్చర్ల రోడ్డు వి కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఓట్, పబ్లిక్ లోకి తీసుకెళ్లడం, లోకల్ బాడీ ఎలక్షన్లో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక ఎలక్షన్లో 20% యూత్ కాంగ్రెస్ కి ఇవ్వాలని నియోజకవర్గ సమస్యలపై చర్చించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి రామ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఓకే అందే శ్రీకాంత్, ప్రేమ్ నాయక్, షాద్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జిలు రాజేందర్ గౌడ్, స్వప్న గారు, నియోజకవర్గ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది పెదమామి నియోజకవర్గ అధ్యక్షులు పులిమామిడి రాజేష్ గౌడ్, మరియు మండల అధ్యక్షులు అసెంబ్లీ కమిటీ, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.







## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి..! ఎమ్మెల్యే శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గట్టుపల్లి రాజు



తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 26 షాద్ నగర్ నియోజక వర్గం చౌదరిగుడా మండల తూంపల్లి కి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకుడు గట్టుపల్లి రాజు బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. తుంపల్లి రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఈ చేరిక జరిగినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు పూర్తి స్వేచ్ఛ స్వతంత్రాలు ఉన్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేకే కృష్ణ, యువ నాయకుడు గుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి





తొలి అక్షరం దంతాలపల్లి నవంబర్ 26: ఈనెల 25 నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ అమలులో ఉందని స్థానిక ఎస్సై పిల్లల రాజు అన్నారు బుధవారం మండలంలోని దుబ్బ తండ గ్రామంలో గిరిజనులకు ఎన్నికల కోడ్ పై ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు బెల్టు షాపుల్లో మద్యం గుడుంబా విక్రయం జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. వ్యక్తులు 50వేల రూపాయల నగదు కంటే ఎక్కువగా వ్యక్తిగతంగా తీసుకెళ్తే ఏమి కాదని దానికంటే ఎక్కువగా తరలిస్తే ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున డబ్బులను సీజ్ చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం బీసీలు మెజారిటీ%ౌ% రిజర్వేషన్ ఎస్టీకి?' గ్రామం మళ్లీ లెక్కలు వేసుకుంటోంది

**722 ఓట్లు ఉన్న గ్రామం ు లెక్కలు చెబుతున్నవి ఒకటి%ౌ% రిజర్వేషన్ చెబుతున్నది మరోటి**

**బీసీ ఓటర్లే అధికమని ప్రజల గళం ు 'మా లెక్కలను అధికారులు పట్టించుకోలేదా?' ప్రశ్న**

**రిజర్వేషన్ జాబితా వెలువడడంతో గ్రామంలో రాజకీయ జ్వాలలు ు మండల స్థాయికి విస్తరించిన చర్చ**




**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 26**నెల్లికుదురు మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామం ఇప్పుడు రిజర్వేషన్ చర్చలతో మరిగిపోతోంది. మొత్తం 722 ఓట్లు ఉన్న ఈ గ్రామంలో రేకుల, తోండ, బీసీ వర్గాలు స్పష్టమైన మెజారిటీగా ఉన్నప్పటికీ, తాజాగా విడుదలైన జాబితాలో గ్రామ పంచాయతీని ఎస్టీ రిజర్వేషన్‌గా ప్రకటించడం గ్రామ రాజకీయాలను ఉలిక్కిపడేలా చేసింది. గ్రామంలోని ప్రతి వీధిలో, చెట్ల కింద ఒక్క మాటే వినిపిస్తోంది"మా గ్రామం జనాభా లెక్కలు అధికారులు చూసి కేటాయించారా? లేక డెస్క్ పై పేపర్లు చూసి నిర్ణయం తీసుకున్నారా?"
ఓసీ%–%బీసీ వర్గ నాయకులు ఆవేదనతో,"బీసీ ఓటర్లే ఎక్కువ ఉన్న గ్రామంలో ఎస్టీ రిజర్వేషన్ పెట్టడం ఏ లాజిక్‌తో? ఇది అధికారుల తప్పుదోవనా%ౌ% లేక డేటా పొరపాటా?"అని మండిపడుతున్నారు. ఈ నిర్ణయంతో గ్రామంలో రాజకీయ సమీకరణాలు మొత్తం కదిలిపోయాయి. సాధారణంగా శాంతంగా ఉండే సీతారాంపురం%ౌ% ఇప్పుడు పాలనా వ్యవస్థను ప్రశ్నించే వేదికగా మారింది. గ్రామ పెద్దలు స్పష్టంగా అంటున్నారు"జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలి అనేది ప్రభుత్వ నిబంధన. సీతారాంపురం విషయంలో అది ఎందుకు పాటించలేదు? మళ్లీ సమీక్షించాలి%ౌ% న్యాయం చేయాలి."

## భారత రాజ్యాంగం మనకు సుప్రీం. న్యాయవాది బొంగర్ల నాగరాజు.



**తొలి అక్షరం/మాడుగుల పల్లి/నవంబర్ 26:** 1949 నవంబర్ 26 నాడు భారతదేశం తన అత్యున్నత చట్టమైన రాజ్యాంగాన్ని స్వీకరించి, సార్వభౌమ, సోషలిస్ట్, లౌకిక మరియు ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మనల్ని నడిపించిన రోజును గౌరవించుకోవడానికి ఈ రోజు మనం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటాము. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగం మన దేశానికి పునాది వేస్తుంది, పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావాన్ని భద్రపరుస్తుంది. ఇది మన ప్రాథమిక హక్కులను రక్షిస్తుంది, అలాగే మన ప్రాథమిక విధులను కూడా గుర్తు చేస్తుంది. ఈ ముఖ్యమైన సందర్భంగా మీ ముందు నిలబడటానికి కరణం భారత రాజ్యాంగం. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు ఇతర ప్రముఖ నాయకుల నేతృత్వంలో దాదాపు మూడు సంవత్సరాల అంకితభావంతో పనిచేసిన తర్వాత, 1949 నవంబర్ 26న, రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. రాజ్యాంగం అధికారికంగా 1950 జనవరి 26న భారతదేశానికి అత్యున్నత చట్టంగా మారింది. అప్పటి నుండి, ఇది మన హక్కులను కాపాడింది, మన స్వేచ్ఛలను కాపాడింది మరియు ఒక దేశంగా మన పురోగతికి మార్గనిర్దేశం చేసింది. రాజ్యాంగం కేవలం చట్టపరమైన పత్రం కాదుబీ ఇది స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన మరియు న్యాయమైన సమాజం గురించి కలలు కన్న లక్షలాది మంది భారతీయుల సమిష్టి దృష్టి, ఆకాంక్షలు మరియు పోరాటాలను సూచిస్తుంది. మన రాజ్యాంగం అందరికీ సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయం అందిస్తుంది. ఇది అణగారిన వర్గాలకు మరియు మైనారిటీలకు ప్రత్యేక రక్షణను ఇస్తుంది, సమానత్వం మరియు గౌరవాన్ని నిర్ధారిస్తుంది. పార్ట్ %×××% లోని ప్రాథమిక హక్కులు మన వాక్ స్వేచ్ఛ, మతం మరియు చట్టం ముందు సమానత్వాన్ని రక్షిస్తాయి. ప్రతిగా, జాతీయ చిహ్నాలను గౌరవించడం, సామరస్యాన్ని ప్రోత్సహించడం మరియు ప్రజా ఆస్తిని కాపాడటం వంటి ప్రాథమిక విధులను మనకు అప్పగించారు.

# జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్స్ ఆశ్రిత సంస్థ, ఐసిడిఎస్, ఆధ్వర్యంలో 100 రోజుల క్యాంపెయిన్

## పాల్గొన్న డి డబ్బులు ఓ కృష్ణవేణి, వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి, సిడిపిఓ మమత, ఆశ్రిత ఎన్జీవో కవిత




**తొలి అక్షరం/ మిర్యాలగూడ /నవంబర్ 26**మిర్యాలగూడ పట్టణంలో ఐసిడిఎస్ , "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ "అశ్రీత సంస్థ ఆధ్వర్యంలో 100 రోజుల కాంపెయిన్ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణ వేణి మాట్లాడుతూ , బాల్యవివాహాలు చేసుకుంటే జరిగే నష్టాలు, చట్టపరమైన చర్యలు, శిక్షలు, పిల్లల యొక్క ఆలోచనలను విద్య వాపు మల్లిచేలా, వారి భవిషత్తు బాగుపడేందుకు అవగాహన కార్యక్రమాలు చేయాలని, తల్లి దండ్రులకు కూడా అవగాహనా కల్పించాలి, గ్రామాలలో సి పి సి లు ఏర్పాటు చేయాలని, పిల్లలు స్కూల్ డ్రాప్ అవుట్, అక్రమ దత్తత జరగకుండా గమనించాలన్నారు, వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి మాట్లాడుతూ బాల్యవివాహాలు, అక్రమరవాణా, అక్రమ దత్తత గుర్తించి మావద్దకు వచ్చి మీరు కేసు పెట్టవచ్చు మీకు మేము సహకరిస్తామన్నారు. అనంతరం బాల్యవివహ్ విముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహలు, వెతిరేకిస్తూ 27 నవంబర్ 2024 న సెంట్రల్ మినిస్టర్ అన్నపూర్ణ దేవి వార్ష్యావల్ లాంచ్ చేసారుఈ ప్రోగ్రాం మొదటి సంవత్సరం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కొవ్వొత్తు ప్రదర్శనా నిర్వహించటమైనది. ఈ కార్య క్రమంలో పాల్గొన్నవారు సీడీపీఓ మమత, వన్ టౌన్ ఎస్సై సైదిరెడ్డి, అశ్రీత కో ఆర్డినేటర్ శోభారాణి డి సి పి యురమణి, అశ్రీత సంస్థ సిబ్బంది కవిత సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్,టీచర్స్ పాల్గొన్నారు.

# రాజులకొత్తపల్లిలో అభివృద్ధిపైనే ఓటు! ఎమ్మెల్యే వచ్చినా పనులు శూన్యం... ఎవరికి షాక్?

**చెరువు కట్ట కూలిపోయి ఏటొచ్చిన వర్షాలు**

**పనులు మాత్రం శూన్యం**

**ఎమ్మెల్యే సందర్శించినా పని ప్రారంభం కాలేదన్న ప్రజల ఆవేదన**

**"మాటలు చాలాయి పనులు చూపే నాయకుడే కావాలి" అని రాజులకొత్తపల్లి గళం**




**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో నవంబర్ 26**నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజులకొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు జ్వాలల్లా అంటుకుంటున్నాయి. అభివృద్ధి లేకపోవడం, చెరువు కట్ట మరమ్మతులు నెలలు గడిచినా మొదలుకాకపోవడం గ్రామాన్ని రాజకీయంగా మరింత ఉత్కంఠభరితం చేసింది. గతంలో భారీ వర్షాలకు చెరువు కట్ట పూర్తిగా దెబ్బతింది. గ్రామ ప్రజలు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినాఅభివృద్ధి పేరుతో ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాటలకే పరిమితం అయ్యాయని ప్రజలు ఘాటుగా విమర్శిస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మురళీ నాయక్ గ్రామం సందర్శించినా, చెరువు పనులు ఎలా సాగుతున్నాయో చూసేందుకు వచ్చారన్నాఫలితం మాత్రం శూన్యం. చెరువు కట్ట అదే విధంగా పాడుగా ఉండిపోవడంతో, ప్రజల్లో అసహనం చెలరేగింది. ఇప్పుడు గ్రామంలో ఒక్కటే చర్చ"అభివృద్ధి చేయని అధికార పార్టీకి ఓటు ఎందుకు? చెరువు కట్టే చేయలేకపోయి ఏం అభివృద్ధి చెబుతున్నారు?"మండల రాజకీయాల్లో రాజులకొత్తపల్లి ఈసారి హాట్‌టాపిక్ గా మారింది. ఈ ఎన్నికల్లో 'మాటలు కాదు%ౌ% పనులు' అనే నిర్ణయంతో ప్రజలు ఓటింగ్ బూత్‌కి వెళ్లబోతున్నారన్న స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి.

## హాంకాంగ్‌లో భారీ అగ్నిప్రమాదం- 44 మంది మృతి- 250 మంది మిస్సింగ్

హాంకాంగ్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదం ఆ ప్రాంతాన్ని విషాదంలో ముంచెత్తింది. న్యూ టెరిటరీస్‌లోని థాయ్ పో జిల్లాలో ఉన్న ఒక పెద్ద నివాస సముదాయంలో బుధవారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. కొద్ది నిమిషాల్లోనే అవి భీకర రూపం దాల్చి, వరుసగా ఉన్న ఆకాశహర్మ్యాలపైకి విస్తరించాయి. దీంతో ఆ ఘటనలో ఇప్పటివరకు 44 మంది చనిపోయినట్లు హాంకాంగ్ అధికారులు ధ్రువీకరించారు. 250 మందికిపైగా ఆచూకీ గల్లంతైందని తెలిపారు. భారీ అగ్ని ప్రమాదం హాంకాంగ్‌లో దాదాపు 30 ఏళ్లలో అత్యంత ఘోరమైనదిగా గుర్తిస్తున్నారు. 1996లో కోవ్లూన్‌లో జరిగిన గార్లీ బిల్డింగ్ అగ్నిప్రమాదంలో 41 మంది చనిపోగా, ఇప్పుడు ఆ సంఖ్యను కూడా ఇది దాటేసింది.

ఎలా ప్రారంభమైంది?

స్థానిక కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 2.51 గంటల సమయంలో అగ్నిమాపక విభాగానికి కాల్ వచ్చింది. మొదట 32 అంతస్తుల భవనం బయట ఏర్పాటు చేసిన బాంబూ స్కాఫోల్డింగ్ వద్దే మంట అంటుకుంది. అక్కడ ఉన్న ప్లాస్టిక్ నెట్టింగ్, కాన్వాస్ కవర్, నిర్మాణ సామగ్రి ఒక్కసారిగా మంటలను వేగంగా వ్యాపింపజేశాయి. గాలి బలంగా వీయడంతో మంటలు వెంటనే ఇతర టవర్లకు పాకాయి. మొత్తం ఎనిమిది భవనాలు ఉన్న ఈ సముదాయంలో 2,000కు పైగా ఇళ్లు ఉన్నాయి. దాదాపు 4,800 మంది నివసించే ప్రాంతంలో చాలామంది వృద్ధులు కూడా ఉంటారు. ప్రమాదం సంభవించగా ఎంతోమంది పై అంతస్తుల్లో చిక్కుకుపోయారు. 140 ఫైరింజన్లు, 60 అంబులెన్స్‌లు

మోహరింపు

అగ్నిమాపక శాఖ ఈ ఘటనను అత్యుత్తమ ఎమర్జెన్సీ అయిన లెవల్ 5 అలారంగా ప్రకటించింది. దీంతో భారీ స్థాయిలో రక్షణ చర్యలు చేపట్టారు. 60కిపైగా అంబులెన్సులు మోహరించారు. వందలాది అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, పారామెడిక్స్ చేరుకున్నారు. అయినా కూడా మంటలు అదుపులోకి రావడం కష్టంగా మారింది.



మూడు భవనాల్లో మాత్రమే రాత్రి నాటికి మంటలు నియంత్రణలోకి వచ్చాయని ఫైర్ సర్వీసులు తెలిపాయి. మిగిలిన నాలుగు భవనాల్లో అగ్ని ఇంకా రగులుతూనే ఉంది. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా పై అంతస్తులకు చేరుకోవడం ప్రమాదకరంగా మారిందని అధికారులు తెలిపారు. మంటలు వ్యాపించిన బాంబూ స్కాఫోల్డింగ్, కూలిపోతున్న ధ్వంసావశేషాలు రక్షణ చర్యలను అడ్డుకున్నాయి. ఒక 37 ఏళ్ల అగ్నిమాపక సిబ్బంది మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.

అరెస్టులు కారణం ఏమిటి?

అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే పోలీసులు మూడు మందిని అరెస్ట్ చేశారు. ఇద్దరు కంపెనీ డైరెక్టర్లు,ఒక కన్‌స్ట్రక్షన్ కన్సల్టెంట్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి సంస్థ పేరుతో ఉన్న పాలిస్టైరిన్ బోర్డులు కొన్ని అపార్ట్‌మెంట్‌ల కిటికీలను పూర్తిగా మూసివేసినట్లు దర్యాప్తులో బయటపడింది. ఇవి అత్యంత త్వరగా మండే పదార్థాలు. ఇవే మంటలు వేగంగా వ్యాపించడానికి ప్రధాన కారణంగా అధికారులు భావిస్తున్నారు. ఇవే కాకుండా భవనాల బయట ఏర్పాటు చేసిన నెట్టింగ్, ప్లాస్టిక్ కవర్లు వంటి నిర్మాణ పదార్థాలు కూడా ఫైర్ రెసిస్టెన్స్ ప్రమాణాలకు తగ్గట్లు లేవని అనుమానిస్తున్నారు.

అధికారుల స్పందన

ఘటనపై చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సంతాపం ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. హాంకాంగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జాన్ లీ మాట్లాడుతూ, భవనాల పునరుద్ధరణ సమయంలో ఉపయోగించిన పదార్థాలన్నింటినీ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మంటలు ఆకాశహర్మ్యాల పై అంతస్తుల నుంచి బయటకు వస్తున్న దృశ్యాలను చూసి అక్కడి ప్రజలు వణికిపోయారు. 900 మందికి పైగా ప్రజుకు తాత్కాలిక నివాసాలకు తరలించారు. ఇంకా చాలా మంది ఆచూకీ తెలియని నేపథ్యంలో రక్షణ బృందాలు మంటలు తగ్గిన వెంటనే లోపల శిథిలాలను తొలగించి సహాయక చర్యలు కొనసాగించనున్నాయి

## షేక్ హసీనాను అప్పగించాలన్న బంగ్లాదేశ్ అభ్యర్థనపై భారత్ స్పందన

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలంటూ ఆ దేశం నుంచి వచ్చిన అభ్యర్థనపై భారత ప్రభుత్వం స్పందించింది. ఈ అభ్యర్థన తమకు అందిందని, ప్రస్తుతం దాన్ని పరిశీలిస్తున్నామని బుధవారం వెల్లడించింది. న్యాయ, అంతర్గత చట్టపరమైన ప్రక్రియల్లో భాగంగా ఈ పరిశీలన జరుగుతుందని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వారపు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు. "అవును, మాకు అభ్యర్థన అందింది. దానిని మా న్యాయ, చట్టపరమైన ప్రక్రియల ప్రకారం పరిశీలిస్తున్నాం. బంగ్లాదేశ్‌లో శాంతి, ప్రజాస్వామ్యం, స్థిరత్వం నెలకొనాలని భారత్ కోరుకుంటోంది. ఆ దేశ ప్రజల ప్రయోజనాలకు మేం కట్టుబడి ఉన్నాం" అని ఆయన పేర్కొన్నారు. 2024 జులైలో జరిగిన నిరసనలకు సంబంధించి మానవతా వ్యతిరేక నేరాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ (%×జు%) షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పు తర్వాత ఆమెను అప్పగించాలంటూ బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత్‌ను కోరింది. ఇదే కేసులో హసీనా మాజీ సహాయకుడు, మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌కు కూడా మరణశిక్ష పడగా, అప్రూవర్‌గా మారిన మాజీ ఐజీపీ చౌదరి అబ్దుల్లా అల్–మామున్‌కు ఐదేళ్ల జైలు శిక్ష విధించారు.

# రెడీమేడ్ విజయం





రెడీమేడ్ విజయం చదివింది ఏడో తరగతి. వారసత్వం లేదు. అనుభవం లేదు. మనుగడ కోసం పోరాటమే ఆ గృహిణిని ఆంత్రప్రెన్యూర్‌గా మార్చింది. టైలరింగ్‌తో మొదలై రెడీమేడ్ గార్మెంట్స్ తయారీ వరకూ ఆమె ప్రయాణం ఓ స్ఫూర్తిపాఠం.

చదివింది ఏడో తరగతి. వారసత్వం లేదు. అనుభవం లేదు. మనుగడ కోసం పోరాటమే ఆ గృహిణిని ఆంత్రప్రెన్యూర్‌గా మార్చింది. టైలరింగ్‌తో మొదలై రెడీమేడ్ గార్మెంట్స్ తయారీ వరకూ ఆమె ప్రయాణం ఓ స్ఫూర్తిపాఠం. నిజామాబాద్ జిల్లాకు చెందిన లత.. లక్షలకొద్దీ ఆర్డర్లను స్వీకరిస్తూ వేలకొద్దీ యూనిఫామ్‌లు తయారు చేస్తున్నారు. వ్యాపారాన్ని ఎలా విస్తరించాలో తెలియని పరిస్థితుల్లో వీహబ్ నేర్పిన బిజినెస్ పాఠాలు ముందుకు నడిపించాయని చెబుతారు లత.

నిజామాబాద్ జిల్లా కోరుట్ల మండలంయూసఫ్ నగర్ మా సొంతూరు. ఊళ్లోనే ఏడో తరగతి వరకూ చదువుకున్నా. ఎనిమిదో క్లాసుకు పట్టణానికి వెళ్లాలి. చాలా దూరం. బస్సులో ప్రయాణించాలి. మాది నిరుపేద కుటుంబం. అంత స్తోమత లేదు. దీంతో చదువు మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. ఖాళీగా ఉండటం ఎందుకని టైలరింగ్ నేర్చుకున్నా. ఆ ఫీజు కట్టడానికి కూడా చెవి కమ్మలను తాకట్టు పెట్టాల్సి వచ్చింది. ఆతర్వాత క్రమక్రమంగా బ్లౌజులు, చిన్న పిల్లల డ్రెస్సులు కుట్టడం నేర్చుకున్నా. టైలరింగ్‌లో పట్టు సాధించాక మరికొందరికి నేర్పించడం మొదలుపెట్టాను. అంతలోనే నా పెండ్లి జరిగిపోయింది. నా భర్త దేవేందర్ ఉద్యోగం కారణంగా నిజామాబాద్‌కు వచ్చేశాం. రెండేండ్లపాటు ఇంట్లో ఖాళీగా ఉన్నా. కొన్ని కారణాల వల్ల నా భర్త ఉద్యోగం కోల్పోవాల్సి వచ్చింది. ఇల్లు గడవడం కష్టమైన పరిస్థితుల్లో నేను నేర్చుకున్న టైలరింగే నాకు ఉపాధి మార్గం చూపింది.

డ్రెస్సుల ఆర్డర్లతో మొదలై..

ఓ బట్టల దుకాణంలో చిన్నపాటి ఉద్యోగం దొరికింది. దుస్తులు కుట్టి షాప్‌కు పంపడం నా బాధ్యత. కానీ, దానికి ఓ కుట్టు మెషీన్ అవసరమైంది. అప్పు చేసి కొన్నాం. నెలనెలా ఏడువేల రూపాయల వరకూ వచ్చేది. పాప పుట్టాక ఖర్చులతోపాటు అవసరాలు పెరిగాయి. నా భర్త స్కూళ్లకు వెళ్లి బెల్టులు, టైలు, ఐడీ కార్డుల తయారీ కోసం ఆర్డర్స్ తెచ్చేవారు. క్రమంగా స్కూల్ యూనిఫామ్ ఆర్డర్స్ రావడం మొదలైంది. ఇక వెనుదిరిగి చూడాల్సిన అవసరం రాలేదు. మా వ్యాపారం రెండువేల మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగింది.

కరోనాతో కొత్త మలుపు

అనేక ప్రాణాలను బలితీసుకున్న కరోనా.. నా జీవితాన్ని మాత్రం మార్చేసింది. అమాంతంగా మాస్కులకు గిరాకీ పెరగడంతో.. పెద్ద ఆర్డర్ వచ్చింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. పదిహేను రోజుల్లో లక్ష మాస్కులు కుట్టాలని అధికారులు చెప్పారు. ఆర్డర్ అయితే వచ్చింది కానీ, అంత పెట్టుబడి డబ్బు మా దగ్గర లేదు. ఏం చేయాలో పాలుపోలేదు. బంగారాన్ని తాకట్టు పెట్టి డబ్బు తెచ్చాం. మెషినరీ సమకూర్చుకుని సకాలంలో సరుకు అందించాం. మొత్తంగా మూడు లక్షల రూపాయల లాభం. పెద్ద మొత్తమే! ఆ తర్వాత 20వేల మంది ఆశా వర్కర్స్‌కు బ్లౌజ్‌లు కుట్టే ఆర్డర్ వెతుక్కుంటూ వచ్చింది. నా శ్రమను గుర్తించి కేఎంసీ అనే సంస్థ రూ.10 లక్షల విలువైన మెటీరియల్ క్రెడిట్‌గా ఇచ్చి ప్రోత్సహించింది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు మూడు లక్షల యూనిఫామ్స్ కుట్టే అవకాశమూ దక్కింది. అప్పుడే లతా గార్మెంట్స్ పేరుతో నాలుగు శాఖలు ప్రారంభించాను. తక్కువ ధరలోనే నాణ్యమైన ఫ్యాషన్ వస్త్రాలు అందించాలన్నది నా ఆశయం. కస్టమర్ సంతోషమే నా విజయ రహస్యం. కుటుంబ బాధ్యతలు, పేదరికం.. ఎదుగుదలకు అవరోధాలు కానేకావు. ఇందుకు నా జీవితమే ఉదాహరణ.

'వీ హబ్' తోడ్పాటు ..

వ్యాపార వృద్ధిలో నా భర్త వెన్నంటి నిలిచారు. 'వీ హబ్' ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ క్లాసులకు హాజరయ్యాను. వివిధ రంగాల నిపుణులు అకౌంటింగ్, మార్కెటింగ్, ట్యాక్సేషన్‌కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. కరోనా సమయంలో నా దగ్గర పనిచేసిన వారికి వంట సామగ్రి అందించి ఆదుకున్నా. ఏదైనా ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని పేద విద్యార్థుల చదువుకు సహకారం అందించాలన్నది నా ఆశయం. ఈ సత్కార్యానికి త్వరలోనే కార్యరూపం తెచ్చే ప్రయత్నం చేస్తున్నా. సృజన మహిళ సొంతం. పట్టుదల ఆమె ఆభరణం. నాయకత్వ లక్షణాలు జన్మతః అబ్బుతాయి. కావాల్సిందల్లా ప్రోత్సాహం. వీహబ్ లాంటి వేదికలు మహిళా ఆంత్రప్రెన్యూర్స్‌ను ఎంతగానో ప్రోత్సహిస్తున్నాయి.

## టిక్..టిక్..టిక్ ఫ్యాషన్ ట్రిక్!



సమయానికి తగిన ఫ్యాషన్ ఫాలో కావాలనే అనుకుంటారు ఎవరైనా. కానీ, ఫ్యాషన్ మాత్రం సమయంతో పోటీ పడుతూ ఉంటుంది. కాలమంత వేగంగా మారిపోతూ ఉంటుంది. సమయానికి తగిన ఫ్యాషన్ ఫాలో కావాలనే అనుకుంటారు ఎవరైనా. కానీ, ఫ్యాషన్ మాత్రం సమయంతో పోటీ పడుతూ ఉంటుంది.

కాలమంత వేగంగా మారిపోతూ ఉంటుంది. కాబట్టే, కాలాన్నీ ఫ్యాషన్‌నూ ఓ చోటుకు చేర్చి.. వాచ్ ఇన్‌స్పైర్డ్ జువెలరీ తయారు చేస్తున్నారు డిజైనర్లు.పట్టుచీర కట్టుకోవాలన్నా, నగలు పెట్టుకోవాలన్నా సమయమూ సందర్భమూ కలిసిరావాలి.

జీన్సుకూ వేళాపాళా అవసరమే. కానీ వీటన్నిటినీ టైమ్‌కి తగినట్టు పాటించాలంటే మన దగ్గర ఓ వాచ్ అంటూ ఉండాలి. అది చేతికే ఉండాలా, మెడలో ఉండకూడదా? చెవి దుద్దుగా అమరిపోకూడదా? వేలి ఉంగరంలో ఇమిడిపోకూడదా?.. అందుకే ముద్దుగుమ్మ చెవికి అందాల కమ్మగా, నాజూకైన వేలికి ముద్దులొలికే అంగుళీకంలా, సింగారాల మెడలో బంగారు లాకెట్‌లా అందమైన వాచీలు దర్శనమిస్తున్నాయి. ఈ టిక్ టిక్ సొగసులు.. కనికట్టు చేసి మరీ ఎదుటివాళ్లు కాలాన్ని మరిచిపోయేలా చేస్తున్నాయి. రాళ్లూ పూసలతో పార్టీలుక్ తెచ్చే వాచీలూ ఉన్నాయి. మనం కొనుక్కునేందుకే కాదు, బహుమతిగా ఇచ్చేందుకూ బాగుంటాయి. కాబట్టి మీరూ టైమ్ చూసి పడేయండి. ఆర్డరు!

## క్రాప్ టాప్.. లెహంగా



క్రాప్ టాప్.. లెహంగా అసలైన పార్టీలుక్ రావాలంటే క్రాప్‌టాప్ ధరించాల్సిందే. అప్పుడే భారతీయత ఉట్టిపడేలా కనిపిస్తూనే, మోడ్రన్ మెరుపుల్నీ మెరిపించవచ్చు. అలాంటి ప్రత్యేక సందర్భాల కోసం రూపొందించిందే ఈ ఫ్యూజన్ వైట్ లెహంగా క్రాప్‌టాప్. ఆఫ్‌వైట్ ఆర్గంజా వస్త్రాన్ని ఎంచుకొని నాజూకైన ఫ్లోరల్‌హ్యాండ్ ఎంబ్రాయిడరీ చేశారు.

అసలైన పార్టీలుక్ రావాలంటే క్రాప్‌టాప్ ధరించాల్సిందే. అప్పుడే భారతీయత ఉట్టిపడేలా కనిపిస్తూనే, మోడ్రన్ మెరుపుల్నీ మెరిపించవచ్చు. అలాంటి ప్రత్యేక సందర్భాల కోసం రూపొందించిందే ఈ ఫ్యూజన్ వైట్ లెహంగా క్రాప్‌టాప్. ఆఫ్‌వైట్ ఆర్గంజా వస్త్రాన్ని ఎంచుకొని నాజూకైన ఫ్లోరల్‌హ్యాండ్ ఎంబ్రాయిడరీ చేశారు. క్రాప్‌టాప్‌తో పాటు నడుము పట్టీమీదా వచ్చిన ఈ డిజైన్‌ను ఊదా, గులాబీ, ఆలివ్ గ్రీన్, బంగారు, వెండి వర్ణాల కలయికతో కళాత్మకంగా రూపొందించారు. నడుము దగ్గర రెండువైపులా రిబ్బన్లు అందాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి.

## మా ఊరే.. నా ఇల్లు



మా ఊరే.. నా ఇల్లు ముదిత.. నేర్వగరాని విద్య లేదు, సాధించలేని విజయమూ లేదు. ఇంటిని తీర్చిదిద్దిన చేతులతోనే గ్రామాన్నీఅభివృద్ధి చేయగలదు. పోపు డబ్బాలో పొదుపు చేసుకున్న చిల్లర పైసలతో బిడ్డలను ప్రయోజకులను చేసినట్టే, వృథాను అరికట్టి, చెత్తను ఒడిసిపట్టి బంగారంగానూ మార్చేయగలదు.

ముదిత.. నేర్వగరాని విద్య లేదు, సాధించలేని విజయమూ లేదు. ఇంటిని తీర్చిదిద్దిన చేతులతోనే గ్రామాన్నీఅభివృద్ధి చేయగలదు. పోపు డబ్బాలో పొదుపు చేసుకున్న చిల్లర పైసలతో బిడ్డలను ప్రయోజకులను చేసినట్టే, వృథాను అరికట్టి, చెత్తను ఒడిసిపట్టి బంగారంగానూ మార్చేయగలదు. ఆ అచ్చమైన నాయకత్వ లక్షణమే ఆదిలాబాద్ జిల్లాలోని ముక్రా (కే)సర్పంచ్ గాడ్గే మీనాక్షిని 'స్వచ్ఛ సుజల్ శక్తి సమ్మాన్'కు అర్హురాలిని చేసింది. 'మా పల్లెను నా ఇల్లుగా భావించాను. ఇంటిని తీర్చిదిద్దినట్టే గ్రామాన్నీ తీర్చిదిద్దాను' అంటారామె.

ఇంటిని చూసి ఇల్లాలిని చూడాలి. సర్పంచ్‌ను చూసి గ్రామ ప్రగతిని అంచనా వేయాలి. ఇల్లాలు గుణవంతురాలైతే ఇల్లు స్వర్గం. సర్పంచ్ పనిమంతురాలైతే గ్రామం పరిశుభ్రం. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా(కే) గ్రామం ముత్యంలా మెరుస్తున్నదంటే.. కారణం సర్పంచ్ గాడ్గే మీనాక్షి చొరవే. ఆమె దృష్టిలో ఇల్లు పల్లెలో భాగం కాదు.. పల్లె మొత్తం ఆమె ఇల్లు కిందే లెక్క. చెత్తాచెదారం కనిపిస్తే.. చికాకు పడిపోతారు. వెంటనే శుభ్రం చేయిస్తారు. మురుగు వాసన ముక్కుపుటాల్ని తాకితే మహోగ్రరూపం ధరిస్తారు. సిబ్బందికి చివాట్లేస్తారు. ఎక్కడ ఉండాల్సిన వస్తువులు అక్కడ ఉండాల్సిందే. చిందరవందరగా పడుంటే తానే సర్దేస్తారు. బుద్ధిమంతులైన విద్యార్థుల చేతిరాతను తలపించేలా పంచాయతీ రికార్డులు ఉండాలంటారు. ఇంట్లో బల్బు వృథాగా వెలుగుతున్నా, ఫ్యాన్ అనవసరంగా తిరుగుతున్నా అమ్మకు కోపం వచ్చేస్తుంది. సర్పంచమ్మనూ ధర్మాగ్రహం ఆవహిస్తుంది. పంచాయతీ పరిధిలో కరెంటు వృథా అయినా, నల్లా నీళ్లు వీధిపాలైనా అసలు తట్టుకోలేరు. కుటుంబానికైనా, పంచాయతీకైనా ఆర్థిక వనరులే ఆధారం. ఆ విషయంలో మీనాక్షికి ముందుచూపు ఎక్కువ. కాబట్టే, సేంద్రియ ఎరువుల తయారీతో గ్రామానికి అదనపు ఆదాయాన్ని సమకూర్చవచ్చనే ఆలోచన స్ఫురించింది. సర్పంచ్, ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు.. ఇలా అన్ని వైపుల నుంచీ అందిన కృషి ఫలించింది. ముక్రా (కే) ఆదర్శ పంచాయతీగా పేరు తెచ్చుకుంది.

గెలుపు కథ..

ముక్రా(కే) గ్రామాన్ని ప్రభుత్వం పంచాయతీగా ప్రకటించాక.. 2019 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో గ్రామస్తులు గాడ్గే మీనాక్షిని సర్పంచ్‌గా ఎన్నుకున్నారు.. అదీ ఏకగ్రీవంగా. అప్పటి నుంచి గ్రామాభివృద్ధిలో ఆమె తనదైన పాత్ర పోషిస్తూనే ఉన్నారు. గ్రామంలో రెండొందల గడపలు ఉన్నాయి. వెయ్యికిపైగా జనాభా. ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తారు మీనాక్షి. దాంతోపాటు తాగునీరు, రహదారులు, మురుగునీటి వ్యవస్థ.. తదితర ప్రాథమిక సౌకర్యాలకు పెద్దపీట వేస్తున్నారు. ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించారు. ప్రతి ఇంటికి ఇంకుడుగుంత ఏర్పాటు చేయించారు. నీటి వినియోగం ఉన్న దగ్గరంతా ఇంకుడు గుంతలు తవ్వించారు. ఆ వ్యక్తిగత కృషికి సర్కారు సహకారం తోడైంది. అందులోనూ 'పల్లె ప్రగతి' కార్యక్రమం గ్రామ రూపురేఖలు మార్చేసింది. పచ్చదనం, పరిశుభ్రత మెరుగుపడ్డాయి. మొక్కల పెంపకానికి పెద్దపీట వేశారు. హరితవనం, పల్లెప్రకృతి వనం.. పచ్చదనానికి పట్టం కట్టాయి. వైకుంఠధామం.. చివరి యాత్ర సజావుగా సాగేందుకు దోహదపడుతున్నది.

చెత్త కాదు బంగారమే

డంపింగ్‌యార్డు, సెగ్రిగేషన్ షెడ్.. చెత్త సమస్యను పరిష్కరించాయి. ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్ ద్వారా రోజూ ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించి.. డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. అందులోని తడిచెత్తతో సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్నారు. దీనివల్ల మూడేండ్లలో రూ.7 లక్షల ఆదాయం సమకూరింది. ఆ ప్రగతి ప్రయాణమే అనేక పురస్కారాలను సంపాదించిపెట్టింది. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ 'దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సశక్తీకరణ్', 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులిచ్చింది. కేంద్ర పర్యావరణ శాఖ 'జీవవైవిధ్య పురస్కారం' ప్రకటించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాలలో ప్రతిభ కనబరచిన మహిళలకు కేంద్ర ప్రభుత్వం 'స్వచ్ఛ సుజల్ శక్తి సమ్మాన్' పురస్కారం అందిస్తుంది. ఈ ఏడాది గ్రామ పరిశుభ్రత విభాగంలో సర్పంచ్ గాడ్గే మీనాక్షిని ఎంపిక చేశారు. మార్చి 4న ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమెకు అవార్డు అందజేస్తారు. 'ఇది అందరి విజయం. ప్రతి పల్లెకూ ప్రగతి పాఠం' అంటారు మీనాక్షి.

'పల్లె ప్రగతి'తోనే సాధ్యమైంది

తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న 'పల్లెప్రగతి' కార్యక్రమం గ్రామాల అభివృద్ధికి ఊతమిస్తున్నది. ప్రతి పల్లె పచ్చదనం, పరిశుభ్రతతో కళకళలాడుతున్నది. మా గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. సేంద్రియ ఎరువుల తయారీ వల్ల పంచాయతీకి ఆదాయం సమకూరుతున్నది.

– గాడ్గే మీనాక్షి, సర్పంచ్ ముక్రా(కే)

# నిర్లక్ష్యం చేస్తే.. వెన్నుపోటే



**వెన్నునొప్పి.. ఆధునిక జీవనశైలితో అవినాభావ సంబంధం కలిగి ఉన్నది. ఈ నొప్పి.. ఒకచోట తిరిగకా కూర్చోనివ్వదు. నిమ్మళంగా నిలబడనివ్వదు కూడా. ప్రశాంతంగా పడుకోనివ్వదు. వెన్నులో వణుకు పుట్టిస్తుంది. దానిని ఢీకొట్టే ప్రయత్నం చేయకుండా భయపడితే మాత్రం వెన్నుకు పోటు తప్పదు. సున్నితమైన.. బాధాకరమైన వెన్నునొప్పి ఎందుకొస్తుంది? లక్షణాలేంటి? చికిత్స ఏంటి? తెలుసుకుందాం. వెన్నునొప్పి అనగానే ఏం చేస్తాం? సమయం లేకనో.. సమస్య చిన్నదేగా అనే ఉద్దేశంతోనో వెన్నునొప్పి సమస్యను సీరియస్‌గా తీసుకోం. ఉపశమనం కోసం పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్, పెయిన్ రిలీవింగ్ ఆయింట్‌మెంట్స్ వాడుతుంటాం. కానీ కొందరిని ఇది దీర్ఘకాలికంగా వేధిస్తుంటుంది. అలర్ట్‌గా ఉంటే దీనికి శాశ్వత పరిష్కారం చూపించవచ్చు.**

### ఎందుకు వస్తుంది?

ఉరుకులు పరుగులతో సాగే ఆధునిక జీవితంలో చాలామందికి వెన్నునొప్పి సమస్య ఎదురవుతున్నది. వీపు దిగువ భాగంలో కండరాలు విపరీతంగా అలసిపోవడంతో వెన్ను నొప్పి మొదలవుతుంది. వీపు కింది భాగంలో ఉండే అనేక కండరాలు.. లిగమెంట్స్ వెన్నుపూసలకు అతుక్కొని ఉంటాయి. ఇవి మొత్తం వెన్నుని వీపు మధ్యలో నిలబెడుతాయి. కూర్చున్నప్పుడు.. నిలబడ్డప్పుడు.. పనిలో ఉన్నప్పుడు ఆ కండరాలు విపరీతంగా సాగుతాయి.

### అస్థిరతే కారణమా?

కొంతమందిలో స్థిరపడిన అలవాట్ల కారణంగా చిన్న వయసు నుంచే ఈ కండరాల పైన నిరంతరం ఒత్తిడి కలుగుతుంది. శ్రమతో కూడిన పనిచేయడం వల్ల సాగిన కండరాలు బాగా అలసిపోతాయి. బలహీనపడతాయి కూడా. దీనివల్ల వెన్ను సరైన ప్రదేశంలో నిలిపి ఉండలేదు. ఇక వెన్ను కొంత అస్థిరపడి నొప్పి మొదలవుతుంది. వెన్ను అస్థిరత వల్ల నాడులపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి వీపు నుంచి వివిధ శరీర భాగాలకు నొప్పి వ్యాపిస్తుంది. వయసు పెరుగుతున్నాకొద్దీ వెన్నుపూసల మధ్య ఉండే డిస్క్‌లోని కార్టిలేజ్ పలుచబడుతుంది. ఫలితంగా బలహీనంగా.. పెళుసుగా మారి వెన్ను నుంచి బయటకు వచ్చే నాడులకు ఒత్తిడి ఎక్కువై వెన్ను నొప్పి వస్తుంది.

### ఎలా వ్యాపిస్తుంది?

వీపు కింది భాగం నుంచి ప్రారంభమైన నొప్పి తొడమీదుగా శరీరమంతటా వ్యాపిస్తుంది. దీనిని సయాటిక అంటారు. శరీరంలో పొడవైన నాడీ అయిన ఈ సయాటిక ఏ కొద్దిమాత్రం దెబ్బతిన్నా ఆ నొప్పి అన్ని శరీర భాగాల్లోనూ ఉంటుంది. కొందరిలో ఇది తీవ్రమైందిగా మారి రోజువారీ కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తుంది. ప్రధానంగా వెన్నులోని లోయర్ లంబార్.. లంబోసాక్రల్ నాడులు.. వీపు దిగువన వెన్ను నాళం ఇరుకుగా మారుతాయి. వెన్నుపూసల మధ్య పలుచని పరుపులా ఉండే డిస్క్‌లో పగుళ్లు వస్తాయి. వెన్నుపూస తన ముందున్న దానిపైకి దూరి వీపు-పిరుదుల ప్రాంతంలోని కండరాలు ఒక్కసారి విపరీతంగా చలిస్తాయి.

### ఎలా నిర్ధారిస్తారు?

వెన్నునొప్పితో బాధపడుతున్న వ్యక్తులు చెప్పిన లక్షణాలు, ఫిజికల్ ఎగ్జామినేషన్ తోపాటుగా మరికొన్ని పరీక్షలు జరిపించటం ద్వారా వెన్ను నొప్పిని నిర్ధారిస్తాం. వ్యాధిగ్రస్థులతో మాట్లాడటం ద్వారా నొప్పి ఎప్పుడు.. ఏవిధంగా ప్రారంభమయ్యింది? దేనివల్ల ప్రేరేపితం అయ్యింది? అని గుర్తింవచ్చు. ఇందుకోసం సాధారణ పెథొలాజికల్ పరీక్షలు చేస్తారు. అంటే రక్తం, మూత్రం పరీక్షలతోపాటు ఎక్స్‌రే, ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ చేస్తారు.

### చికిత్స ఏంటి?

నొప్పి తీవ్రత, వ్యాధిగ్రస్థుల ఆరోగ్య చరిత్ర ఆధారంగా చికిత్స నిర్ణయిస్తారు. చాలామందిలో అయిదారు వారాలు మందులు వాడటం.. వ్యాయామం ఇతర సూచనలను పాటించటం వల్ల వెన్నునొప్పి తగ్గుతుంది. అయితే కొంత మందిలో మాత్రం ఉపశమనం లభించదు. అటువంటి వారికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఆరు నుంచి పన్నెండు వారాల తరువాత కూడా నొప్పి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే శస్త్రచికిత్స అవసరమవుతుంది. లామినెక్టమీ, మైక్రోడిసెక్టమీ శస్త్ర చికిత్సలు నొప్పినుంచి ఉపశమనం కలిగిస్తాయి.

### ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

- ఒకసారి వెన్ను నొప్పి వచ్చి చికిత్స తీసుకుని కోలుకున్న తరువాత కూర్చోవటం, పడుకోవటం, వంగి వస్తువులు అందుకోవటం, బరువులు ఎత్తటానికి సంబంధించి ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వెన్నునొప్పి రాక ముందటిలా ప్రవర్తించటం వల్ల మళ్లీ నొప్పి రావటానికే కాకుండా వెన్నుకండరాలకు, వెన్నుకు తీవ్రమైన నష్టం కలిగించే ప్రమాదం ఉంటుంది.
- వీపు ప్రాంతానికి విశ్రాంతిని ఇవ్వటం ద్వారా వెన్నునొప్పి నుంచి కొంత ఉపశమనం కలిగించవచ్చని ఇదివరలో పడుకొని ఉండాల్సిందిగా డాక్టర్లు సూచించే వారు.
- కానీ ఇప్పుడు ఒకటి రెండు రోజులకు మించి అలా పడుకుని విశ్రాంతి తీసుకోవటాన్ని ఎవరూ సిఫార్సు చేయడం లేదు కాబట్టి దీని గురించి ఆలోచించాలి.

### లక్షణాలు

- మెడ కింది భాగం నుంచి వెన్నుచివరన ఉండే టెయిల్ బోన్ దాకా వెన్ను వెంట బిగుసుకుపోవడం వల్ల భరించలేని నొప్పి వస్తుంది.
- మెడలో.. వీపు పైభాగంలో.. వీపు కింది భాగంలో చాలా నొప్పిగా ఉంటుంది. ఏదైనా బరువు ఎత్తినపుడు శ్రమతో కూడిన పనులు చేసినపుడు నొప్పి మరింత ఎక్కువవుతుంది.
- ఎక్కువ సేపు కూర్చున్నా.. నిలబడ్డా వీపు మధ్య
- కింది భాగాల్లో నొప్పి కలుగుతుంది.
- నొప్పి వీపు కింది భాగం నుంచి పిరుదులు, తొడలు, పిక్కలు, వేళ్ల వరకూ వ్యాపించి ఉంటుంది.
- నిలబడినపుడు వీపు కింది భాగంలో విపరీతమైన నొప్పి కలిగి కండరాలు గట్టిగా కదులుతాయి.
- రాత్రిళ్లు వచ్చే వెన్ను నొప్పిలో పైకి కనిపించే లక్షణాలు రోజంతా ఉండే వెన్నునొప్పిలాగానే కనిపించినా కారణం మాత్రం భిన్నమైంది. వెన్నులో కురుపు ఏర్పడటానికి ఇది సూచిక కావచ్చు.
- ఈ గడ్డ చిన్నదిగా ఉండి వెన్ను నుంచి ప్రారంభమయ్యే నాడులను ప్రేరేపిస్తుంది.
- వెన్ను పూసలలో దేనికైనా ఇన్ఫెక్షన్ సోకటం వల్ల కూడా రాత్రుళ్లలో తీవ్ర నొప్పి ఏర్పడుతుంది.

### ఈ నొప్పితో వేరే సమస్యలు

-చేతులు, కాళ్లు, గజ్జల్లో తిమ్మిర్లు ఏర్పడుతాయి. పొడిచినట్లు అనిపిస్తుంది.
-నడుము దగ్గరనుంచి ముందుకు వంగినప్పుడు, దగ్గినపుడు నొప్పి ఎక్కువ అవుతుంటుంది. దీనిని హెర్నియేటెడే డిస్క్ అంటారు.
-జ్వరం, మూత్ర విసర్జన సమయంలో మంట ఉండి తరచూ మూత్రానికి వెళ్ల వలసి వస్తుంది. ఇన్ఫెక్షన్ వల్ల ఇలా జరుగుతుంది.
-వెన్ను నొప్పి కాలు వెనుకభాగం మీదుగా కిందికి వ్యాపిస్తుంది. దీనిని సయాటికాగా గుర్తించాలి.





# సైనసైటిస్‌కు స్వస్తి

**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

లక్షణాలు : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మోయిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. అక్యూట్ సైనసైటిస్
2. సబ్ అక్యూట్ సైనసైటిస్
3. క్రానిక్ సైనసైటిస్

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.

వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

కారణమేంటి?

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

చికిత్స:

అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లిన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

-ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
-తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
-శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
-శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
-ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
-టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



## ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో 'కళ్లు' బాగోలేవని విమర్శించేవారు



టీజర్ బాగున్న సినిమాలన్ని బాగుండాలన్న రూల్ లేదు. ట్రైలర్ లో అదరగొట్టేసి.. ఆ తర్వాత అడ్రస్ లేకుండా పోయిన సినిమాలకు కొదవ లేదు. రెండు వారాల క్రితం రిలీజ్ అయిన విరూపాక్ష వీటికి భిన్నం. ట్రైలర్ తో ఆకర్షించి.. సినిమాతో మనసు దోచేసిన ఈ మూవీకి కలెక్షన్ల వర్షం ఎంతలా కురిసిందో తెలిసిందే. సాయి ధరమ్ తేజ్ కెరీర్ లో అత్యధిక వసూళ్లు సాధించిన ఈ మూవీ మీద ఆసక్తికర చర్చ నేటికి సాగుతోంది.సాయి ధరమ్ తేజ్ ఇమేజ్ ను.. మార్కెట్ ను పెంచేసిన ఈ మూవీ కారణంగా హీరోయిన్ సంయుక్త కు కూడా హెల్ప్ చేసిందని చెప్పాలి. ఆమె ధరించిన పాత్ర ఆమెకు నెగిటివ్ అయ్యే అవకాశం ఉన్నా.. ప్రేక్షకుల మనసులో మాత్రం పాజిటివ్ గానే రిజిస్టర్ కావటమే కాదు.. ఆమె అందానికి ఫిదా అయిపోయిన ప్రేక్షకులెందరో. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆమె ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు.తన సినిమా జర్నీ గురించి ఆమె ఆసక్తికర విషయాల్నివెల్లడించారు.

విరూపాక్ష మూవీలో ఆమె కళ్లు హైలెట్ కావటమే కాదు.. ఆమె కళ్లను పొగిడే సీన్ ప్రత్యేకంగా ఉండటమే కాదు.. ఆమె కళ్ల అట్రాక్షన్ లో పడిపోవటం ఖాయం. అలాంటి అందమైన కళ్లను పట్టుకొని.. మొదట్లో విమర్శలు చేసేవారన్నారు.కెరీర్ ఆరంభంలో లభించిన అవకాశాల్ని వినియోగించుకునే వేళలో.. తన కళ్ల మీద బోలెడన్నివిమర్శలు చేయటంతో పాటు.. చిన్న కళ్లు అని వేలెత్తి చూపేవారని పేర్కొన్నారు. అలాంటిది విరుపాక్షలో తన కళ్ల కారణంగా ఈ అవకాశం లభించిందని చెప్పారు.

2021లో బింబిసారలో తనకు అవకాశం లభించిన సమయంలో ఆ సినిమాను రెండు భాగాలుగా చేస్తామని చెప్పారన్నారు. కథ విన్నంతనే భిన్నంగా ఉందని ఒప్పుకున్నట్లు చెప్పిన సంయుక్త.. తర్వాత తన పాత్రకు మార్పులు జరిగాయన్నారు. అయినా తాను బాధ పడటం లేదని.. అంతిమంగా సినిమా బాగా వచ్చిందా? రాలేదా? అన్నదే తాను చూస్తానని చెప్పారు.

బింబిసార విడుదలయ్యాక తనకు విరూపాక్ష టీం నుంచి కాల్ వచ్చిందన్నారు. దర్శకుడు కార్తిక్ జూమ్ కాల్ చేసి.. రెండున్నర గంటల పాటు కథ చెప్పి.. సింగిల్ లైన్ నేరషన్ అన్నారన్నారు. ఆడిషన్ కు రమ్మని చెప్పి.. కళ్ల పైనే ఆడిషన్ చేశారన్నారు. ప్రేమ.. కోసం.. జాలి.. ఇలా పలు భావోద్వేగాల్ని కళ్లతో పలికించమని చెప్పారని.. వారు పెట్టిన పరీక్షలో తాను పాస్ అయినట్లు చెప్పారు.

తన కెరీర్ ఆరంభంలో తన కళ్ల గురించి చాలా విమర్శల్ని ఎదుర్కొన్నట్లు చెప్పారు. ఇప్పుడు అవే కళ్లతో ఇంత మంచి అవకాశం వచ్చిందని చెప్పారు. చూసే కళ్లకు తగ్గట్లే.. కళ్ల అందం తెలుస్తుందన్న విషయం సంయుక్తకు ఇప్పుడు కచ్చితంగా అర్థమై ఉంటుంది.

## రకుల్ బోల్డ్ లుక్.. అదిరిందమ్మా..



టాలీవుడ్ లో టాప్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలిగింది రకుల్. టాలీవుడ్ లోని సీనియర్ హీరోలను మినహాయించి స్టార్ హీరోలందరితోనూ నటించింది. ఆమె ఖాతాలో మంచి హిట్లే ఉన్నాయి. ప్రస్తుతం దక్షిణాదిన అవకాశాలు సన్నగిల్లడంతో దక్షిణాదిన సెటిల్ అయ్యింది. అక్కడ అడపదడపా ఛాన్స్ లు దక్కించుకుంటోంది.టాలీవుడ్ జనాలకు సినిమాల పరంగా కాస్త దూరమైనా సోషల్ మీడియా ద్వారా అలరిస్తూనే ఉంది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన హాట్ క్లీవేజ్ షో ఫోటోలు దిగి షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లూ కలర్ డ్రెస్ లో మెస్మరైజ్ చేసింది. హాట్ నెస్ మొత్తం రంగరించి పోసినట్లుగా ఉంది ఆ ఫోటో షూట్.

బ్లూరంగు డ్రెస్ లో తన ఎద అందాలను మొత్తం ముందర ఉంచి.. కుర్రాళ్లకు నిద్రలేకుండా చేస్తోంది. మరీ ఇంత హాట్ నెస్ తట్టుకోవడం మా వల్ల కాదు అని అనేలా ఆమె అందాల ప్రదర్శన చేసేసింది. ఎద అందాలతో పాటు థైస్ షో కూడా చేసింది. ఆ ఫోటోలు చూసి కుర్రాళ్లు తట్టుకోవడం కష్టమే. ఇక రకుల్ కెరీర్ విషయానికి వస్తే..గత ఏడాది రకుల్ నటించిన 5 హిందీ చిత్రాలు విడుదలయ్యాయి. అటాక్ రన్ వే 34 డాక్టర్ జి కట్ పుట్లీ తాజాగా థాంక్ గాడ్ నెలల వ్యవధిలో విడుదలయ్యాయి. అయితే ఒక్కటి కూడా విజయం సాధించలేదు. అయినా ఆమెకు అడపదడపా ఆఫర్స్ రావడం విశేషం. ఆమె లేటెస్ట్ రిలీజ్ ఛత్రీవాలీ హిట్ టాక్ తెచ్చుకుంది. రకుల్ కెరటం సినిమాతో టాలీవుడ్ గడప తొక్కిన రకుల్ ప్రీత్.. చాలా తక్కువ కాలంలోనే స్టార్ స్టేటస్ పట్టేసింది. ఈ సినిమా తర్వాత వెంకటాద్రి ఎక్స్ప్రెస్ రఫ్ లౌక్యం కరెంట్తీగ ధ్రువ నాన్నకు ప్రేమతో కిక్2 స్పైడర్ మన్మథుడు 2 లాంటి సినిమాల్లో నటించి ప్రేక్షకుల మెప్పు పొందింది.దఅందులో కొన్ని బ్లాక్ బస్టర్లు కూడా అయ్యాయి. ప్రస్తుతం తెలుగులో అవకాశాలు పూర్తిగా తగ్గిపోవడంతో ఆమె పూర్తిగా బాలీవుడ్ కే అంకితమయ్యారు. మరి భవిష్యత్తులో సీనియర్ హీరోలకు జోడిగా మళ్లీ తెలుగులో నటిస్తుందేమో చూడాలి.

## ఆ సర్ఫింగ్ బోర్డ్ వెనక దాక్కున్నది ఎవరు కియరా?



కియరా అద్వాణీ పరిచయం అవసరం లేదు. మహేష్ సరసన 'భరత్ అనే నేను' సినిమాతో టాలీవుడ్ ఆరంగేట్రం చేసిన కియరా ఆ తర్వాత రామ్ చరణ్ సరసన 'వినయ విధేయ రామ' చిత్రంలో నటించింది. ప్రస్తుతం చరణ్ సరసన ఆర్.సి 15లో నటిస్తోంది. తమిళ స్టార్ డైరెక్టర్ ఎస్.శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అటు బాలీవుడ్ లోను వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది.కియరా కెరీర్ స్పీడ్ కొనసాగుతున్న క్రమంలోనే ప్రియుడు సిద్ధార్థ్ మల్హోత్రాని పెళ్లాడిన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత సిద్ధార్థ్ వర్క్ కమిట్ మెంట్లతో బిజీ అవ్వడం వల్ల హనీమూన్ ఆలస్యమైంది. అయితే ఇంతలోనే అతడు తన ప్రియసఖితో ఇదిగో ఇలా బీచ్ వెకేషన్ ని ప్లాన్ చేసాడు. బికినీ బీచ్ వేడుకల్లో కియరా ఫుల్ హ్యాపీ మూడ్ లో కనిపిస్తోంది. చూస్తుంటే నీలి సముద్రంలో సర్ఫింగ్ కి వెళ్లేందుకు కియరా అన్ని విధాలా ప్రిపేర్డ్ గా కనిపిస్తోంది.కియారా స్మోకింగ్ హాట్ బీచ్ వేర్ తో ఆకర్షణీయమైన అవతార్ లో సర్ఫింగ్ బోర్డ్ ను పట్టుకుని ఇలా ఫోజులిచ్చింది. అద్భుతమైన ఈ లుక్ లో కియారా గ్లామర్ ఎలివేషన్ పై యూత్ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ పోస్ట్ కి 'బీచ్ ప్లీజ్' అని కియరా క్యాప్షన్ ఇచ్చింది. ఈ లుక్ లో టై అండ్ డై సరోంగ్ కి జోడీగా హాట్ వైట్ బాడీసూట్ లో కియరా అందాలు వేడెక్కిస్తున్నాయి.కియారా ప్రతిసారీ బీచ్ వెకేషన్ ని అమితంగా ఇష్టపడుతుంది. జూలై 2021లో బోల్డ్ ఎల్లో బికినీలో ఉన్న ఫోటోను ఇటీవల కియరా షేర్ చేయగా అది వైరల్ అయ్యింది. ఇది త్రోబాక్ ఫోటో అని తన పోస్ట్ లో పేర్కొంది. ఇంతలోనే మరోసారి బీచ్ వెకేషన్ లో సర్ఫింగ్ కి సిద్ధమైంది కియరా. ఇంతకీ కియరా ఫోజులు సరే.. ఆ సర్ఫింగ్ బోర్డ్ వెనక ఎవరున్నారు? అంటూ అభిమానులు చిలిపిగా కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల భూల్ భులయ్యా 2 (2022) -జుగ్ జుగ్ జీయో (2022) చిత్రాల్లో అద్భుత నటనతో ప్రశంసలు అందుకున్న కియరా షేర్ షా చిత్రంలో సిద్ధార్థ్ సరసన నటించింది. తదుపరి రామ్ చరణ్ నటిస్తున్న పాన్ ఇండియా యాక్షన్ చిత్రం ఆర్.సి 15 పై భారీ హోప్స్ తో ఉంది. అలాగే సత్యప్రేమ్ కి కథ సినిమాలోను నటిస్తోంది. ఈ చిత్రంలో భూల్ భులయ్య 2 సహనటుడు కార్తీక్ ఆర్యన్ కథానాయకుడిగా నటిస్తున్నాడు. సిద్ధార్థ్ మల్హోత్రాతో కియరా గ్రాండ్ వెడ్డింగ్ తర్వాతా తన కెరీర్ ని యధావిధిగా ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగిస్తోంది. కియారా -సిద్ధార్థ్ 7 ఫిబ్రవరి 2023న జైపూర్ లోని సూర్యగఢ్ ప్యాలెస్ లో వివాహం చేసుకున్నారు. కియారా ఇటీవల ముంబైలో జరిగిన మొట్టమొదటి మహిళల ప్రీమియర్ లీగ్ లో కూడా ప్రదర్శన ఇచ్చింది.



## మళ్ళీ ఇన్నాళ్ళకు తెలుగులో ఆండ్రియా..




విక్టరీ వెంకటేష్ హీరోగా.. హిట్ సినిమా డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో రాబోతున్న సైంధవ్ సినిమా గురించి అందరికీ తెలిసిందే. హీరోగా వెంకీ కి ఇది 75వ చిత్రం. గత నెలలో ప్రారంభమైన ఈ చిత్రం ప్రస్తుతం వైజాగ్ లో చిత్రీకరణ జరుపుకుంటోంది. నిహారిక ఎంటర్టైన్మెంట్ పతాకం పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం హైదరాబాద్లో తొలి షెడ్యూల్ను ఇటీవలే పూర్తి చేసుకుంది.ఈ సినిమాలో వెంకీ పక్కన శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికగా నటిస్తోంది. అలాగే ఆండ్రియా జెరెమియా కూడా ఈ చిత్రంలో కనిపించబోతోంది. ఆమె పదేళ్ల తర్వాత వెంకీ చిత్రంలో నటించనుంది. గతంలో తడాఖా చిత్రంలో నటించి మెప్పించిన ఈ బ్యూటీ తాజాగా సైంధవ్ చిత్రంలోనూ నటించబోతోంది. జాస్మిన్ కనిపించేందుకు సిద్ధం అవుతోంది. ఇదే విషయాన్ని చిత్రబృందం పోస్టర్ ద్వారా వెల్లడించింది.అందులో ఆండ్రియా జెరెమియా గన్ చేతపట్టుకొని బైక్ పై చాలా స్టైలిష్ గా కూర్చొని కనిపించింది. బ్లాక్ కలర్ బ్రా పైనుంచి బ్లాక్ కలర్ డెనిమ్ కోట్ వేసుకొని కోపంగా చూస్తూ అదరగొడుతోంది. 2005లో కందానాల్ ముదల్ అనే తమిళ సనిమాతో సినీ రంగంలో అడుగు పెట్టిన ఈ క్యూట్ బ్యూటీ తెలుగు తమిళ మలయాళ చిత్రాల్లో నటించింది. ముఖ్యంగా యుగానికి ఒక్కడు చిత్రంలో కనిపించి తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది. బాలీవుడ్ వర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈ సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుగు పెడుతున్నారు. ఈ చిత్రంలో ప్రతీ పాత్రకు ప్రత్యేకత ఉందని.. చిత్రబృందం చెబుతోంది. అలాగే సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తుండగా.. ఎస్ మణికందన్ కెమెరా మాన్ గా పని చేస్తున్నారు. గ్యారీ బీ హెచ్ ఎడిటర్ గా మరియు అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా కిషోర్ తాళ్లూరు సహ నిర్మాతగా పని చేస్తున్నారు. సైంధవ్ సినిమా మెడికల్ మాఫియా బ్యాక్ డ్రాప్ తో వస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో వెంకటేష్ చాలా పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నాడని సమాచారం. అయితే ఈ సినిమా వెంకీ పాత ప్రేక్షకులను కట్టిపడేయడం ఖాయమని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 22వ తేదీన ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతుంది.

## మరో బ్రాండ్ ఆఫర్ కొట్టేసిన సమంత



సెలబ్రెటీలకి స్టార్ ఇమేజ్ ఉండి ఎక్కువ మంది రీచ్ అయ్యే బ్రాండ్ వేల్యూ ఉంటే అలాంటి వారిని కార్పొరేట్ కంపెనీలు తమ ఉత్పత్తులని ప్రమోట్ చేసుకోవడానికి బ్రాండ్ అంబాసిడర్స్ గా పెట్టుకుంటాయి. ఇలా తమ ప్రొడక్ట్ ని ప్రమోట్ చేసేందుకు గాను ఆయా స్టార్స్ కి కోట్ల రూపాయిలు చెల్లిస్తూ ఉంటారు.ముఖ్యంగా క్రికెట్ సినీ సెలబ్రెటీల ద్వారా కార్పొరేట్ ఉపత్తుల'ఉత్పత్తులని మార్కెట్ లో ప్రమోట్ చేసుకుంటూ ఉంటారు. స్టార్ హీరోయిన్ సమంత సౌత్ లో తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె చాలా రకాల ఉత్పత్తులని బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారు. అయితే గత రెండేళ్ల కాలంలో సమంత పెద్దగా ఎండార్స్మెంట్స్ చేయలేదు. మరల ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ గా తనని తాను ఎస్టాబ్లిష్ చేసుకుంటూ దేశవ్యాప్తంగా ఇమేజ్ పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ సాఫ్ట్ డ్రింక్ కంపెనీ పెప్సీ సమంతని బ్రాండ్ అంబాసిడర్ గా పెట్టుకుంది. తాజాగా సమంతతో చేసిన పెప్సీ యాడ్ ని రిలీజ్ చేశారు. ఈ యాడ్ లో డిఫరెంట్ లుక్స్ లో సమంత కనిపిస్తూ పెప్సీ త్రాగమని ప్రమోట్ చేస్తూ ఉంది.పెళ్లి కూతురు గెటప్ నుంచి యాక్షన్ హీరోయిన్ లుక్ వరకు ఇందులో సమంత కనిపించడం విశేషం. పెప్సీ బ్లాక్ ని ముఖ్యంగా ఈ యాడ్ ద్వారా మార్కెట్ లోకి ప్రమోట్ చేస్తున్నారు. మొన్నటి వరకు ఈ పెప్సీ బ్రాండ్ అంబాసిడర్ గా రాకింగ్ స్టార్ యష్ ఉన్నారు. ఇప్పుడు అతని ప్లేస్ లోకి సమంత వచ్చి చేరారు. గతంలో పవన్ కళ్యాణ్ మెగాస్టార్ చిరంజీవి సూపర్ స్టార్ మహేష్ బాబు లాంటి స్టార్స్ సౌత్ లో పెప్సీ బ్రాండ్ ని ప్రమోట్ చేశారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా సమంత పెప్సీ బ్లాక్ బ్రాండ్ ప్రమోటర్ గా ఉండటం విశేషం. ఇక ఈ యాడ్ ద్వారా సమంత నార్త్ మార్కెట్ లోకి ఎంత వరకు రీచ్ అవుతుందనేది చూడాలి.